THE ANDHRA PATRIKA, MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీ మద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 1118 సంపుటం 38. సంచిక 84 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 25-6-1951 వెల 1 అణా.

'38వ అక్షాంశరేఖ సరిహద్దుగా కొరియా యుద్ధం నిలుపు చేయాలి'

నూనెతగాదా ఆధారంగా పర్షియాపై ప్రాబల్యం సంపాదించడానికి రష్యా ప్రయత్నం

అమెరికా విదేశాంగశాఖ ఆరోపణ: రాయబారాలు కొనసాగించేందుకు అవకాశం ఉంచమని బ్రిటన్‌కు సూచన

వాషింగ్టన్, జూన్ 23 పర్షియాలోని నూనెపరిశ్రమజాతిపరం చేసే విషయంలో ఏర్పడిన తగాదాను ఆధారంచేసుకుని, పర్షియాను తన ప్రాబల్యం క్రిందకు తెచ్చుకోనడానికి రష్యా ప్రయత్నిస్తున్నట్లు అమెరికా విదేశాంగశాఖ గతరాత్రి ఆరోపణచేసినది.

పర్షియాచరిత్రను, ఆదేశంలోని ప్రస్తుత క్లిష్టపరిస్థితిని ప్రజలకు తెలియపరిచే నిమిత్తం విదేశాంగశాఖ విడుదలచేసిన వివరణలో పైవిధంగా ఉన్నది

నూనెతగాదా, తదితర పరిస్థితులను సమీక్షిస్తూ విదేశాంగశాఖ ఆ వివరణలో ఇంకా ఇలా వ్యాఖ్యానించింది —

పర్షియాలో కమ్యూనిస్టుల నాయకత్వం క్రింద ఉన్న ట్యూడేపార్టీ తోడ్పాటుతో పర్షియాపై ప్రాబల్యం సంపాదించడానికి రష్యా కృషి చేస్తున్నది పర్షియా స్వాతంత్ర్య సౌభాగ్యాలు పర్షియాకు ఎంత ప్రధానమైనవో, పశ్చిమ ప్రజాస్వామ్య దేశాలకు కూడా అంతే ప్రధానమైనవి

"పర్షియా పొరుగున ఉండడమేకాక, శతాబ్దాల తరబడిగా రష్యా పర్షియాతో శత్రుత్వం నెరపుతున్నది. ప్రజాస్వామ్య దేశాలతో కలసిఉండాలనే పర్షియా స్వాతంత్ర్యం రక్షింపబడుతుంది"

అమెరికా వైఖరి

నూనెతగాదా విషయంలో బ్రిటన్‌నే సంపూర్ణంగా బలపరచడానికి అమెరికా

(2-వ పేజీ చూడుడు)

"నూనె పరిశ్రమను జాతిపరం చేస్తూ ప్రభుత్వము చేసినపట్టాన్ని ఉల్లంఘించనంతకాలం రిఫైనరీ నిర్వహణలో ప్రభుత్వం జోక్యం చేసుకొనదు"

అయినా, వారాలలో కాని, రోజులలోనే కాని రిఫైనరీ పూర్తిగా నిలచిపోవచ్చునని ఇక్కడి బ్రిటిష్ వర్గాలవారు చెబుతున్నారు.

ఆంగ్లో-ఇరానియన్ నూనె సంస్థ జనరల్ మేనేజరు ఎరిక్ డేక్ ప్రభుత్వ ప్రతిపాదనను నిరాకరించడం తప్పనని తెలుస్తున్నది

జార్జి రాజుతో అట్లీ సంభాషణలు

లండన్, జూన్ 23 బ్రిటిష్ ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ నేటి అపరాహ్నం విండ్సర్‌లో ఆరవజార్జిరాజును సందర్శించారు పర్షియాలోని పరిస్థితిపై ప్రధాన మంత్రి జార్జిరాజుకు నివేదించి ఉంటారని తెలుస్తున్నది.

పర్షియాలోని పరిస్థితిని పరిశీలించే నిమిత్తం బ్రిటిష్ మంత్రివర్గం సోమవారంనాడు లండన్‌లో సమావేశం జరుపనున్నది

లిబరల్ పార్టీ నాయకుని ప్రతిపాదన

హేవర్ ఫోర్డు వెస్టు (పేంబ్రూక్ షైర్) జూన్ 23 పర్షియాలోని ప్రస్తుత పరిస్థితి పరిణామంగా మధ్యప్రాచ్యంలో అంతటా కల్లోలం సంభవించవచ్చునని బ్రిటిషు లిబరల్ పార్టీ అధ్యక్షుడు ఫిలిప్ ఫాదర్‌గిల్ ఈరోజున హెచ్చరించారు

ఆయన ఇంకా ఇలాప్రకటించారు. "రాజకీయరంగంలో పర్షియాపై ఒత్తిడి చేయడానికి పూనుకునే ముందు, అమెరికా, కామన్వెల్త్ రాజ్యాలతో దాపుతో అక్కడ యుద్ధపరిస్థితి నెదుర్కొనిడానికి తగిన కట్టుదిట్టం చేయవలసి ఉన్నది"

'యుద్ధం సంభవించవచ్చు'

ఎడింబరో, జూన్ 23 "అబడాన్‌లోని నూనెగనులనుండి బ్రిటిష్‌వారు వైదొలగడం వల్ల యుద్ధం సంభవించే అవకాశాలు అధికంకాగల"వని కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు సర్ డేవిడ్ మాక్స్‌వెల్ నేడు హెచ్చరించారు

పర్షియా అంతటినీ రష్యా తన అధికారం క్రిందకు తెచ్చుకునే అపాయ మున్నదని ఆయన చెప్పారు

అబడాన్‌లో బ్రిటిష్ సాంకేతిక పనివారికి ఇరాన్ ప్రధాని సూచన

బ్రిటిష్‌వారు వైదొలగితే రిఫైనరీ మూసివేత తథ్యమట

టెహరాన్, జూన్ 23 · జాతిపరం చేయబడిన ఇరాన్ జాతీయ నూనెసంస్థలో పనిచేయడానికి అంగీకరించేదిలేనిది తెలియపరచడానికి అబడాన్‌లోని బ్రిటిష్ సాంకేతిక పనివారికి 24 గంటల వ్యవధి ఈయవలసినదని సూచిస్తూ ప్రధానమంత్రి డాక్టర్ మహమ్మద్ ముసాదిక్ అక్కడి జాతీయ నూనెసంఘానికి ఈరోజున ఒక తంతివార్తపంపారు.

అయితే, ఎప్పటినుండి 24 గంటల వ్యవధి ఇవ్వాలనే విషయం నిర్ణయించవలసినబాధ్యత నూనెసంఘంపై ఉంచినట్లు తెలుస్తున్నది

"అబడాన్‌లోని బ్రిటిష్ సాంకేతిక పనివారు రాజీనామా సమర్పించడానికే నిర్ణయించేపక్షంలో, రక్షణల తోడ్పాటుతో మిత్రం లేకుండానే నూనె పరిశ్రమ నిర్వహించగల"మంటూ పర్షియా సంయుక్త నూనె సంఘాధ్యక్షుడు ఆలయార్ పాలే నేటిరాత్రి ప్రకటించారు

ఆ ఆయన ఇంకా ఇలా ప్రకటించారు — "విదేశీయ పనివారు రాజీనామాలు ఇచ్చినట్లయితే ఇతర ప్రదేశాలనుండి పనివారిని రప్పించడం జరుగుతుంది. కాని, పర్షియాలోనే ఉండి పనిచేయడానికి నిశ్చయించే వారిని పర్షియనులు గౌరవించి ప్రేమించగలరు."

అయితే నూనె రిఫైనరీలోని బ్రిటిష్ పనివారు పర్షియా జాతీయ నూనెసంస్థలో పని చేయడానికి ఎంతమాత్రము అంగీకరించరని ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు

ఏ సమయంలోనైనా దేశంవిడిచి, బ్రిటన్‌కు తిరిగి పోవడానికి బ్రిటిష్ పనివారందరు సంసిద్ధంగా ఉన్నారని కూడా ఆయన చెప్పారు.

నూనెసంస్థ బెదరింపు

టెహరాన్, జూన్ 23 జాతీయ నూనె సంస్థ పేరిట రసీదులపై సంతకాలు చేయాలని ప్రభుత్వం నిర్బంధించినట్లయితే, అబడాన్‌లో ఉన్న నూనె నౌకలలోని నూనెను తిరిగి తీసికొనిపోవడం జరుగుతుందని ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ ఈరోజున హెచ్చరించినది. పర్షియాప్రభుత్వం పేరిట రసీదులు ఇవ్వడానికి ఆయా నౌకాధిపతులు నిరాకరించిన కారణంచేత, నూనె నౌకలు అబడాన్ విడిచిపోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు

కాని, రెండు, బ్రిటిష్ నూనె నౌకలు మాత్రం ప్రభుత్వంతో "తాత్కాలిక ఒడంబడికపుకుని, గతరాత్రి అబడాన్ నుండి నుండి బయలుదేరినది.

ఈలోగా, ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన రసీదు సమూనా తయారుచేసే నిమిత్తం ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ ప్రభుత్వంతో రాయబారాలు జరపడానికి ప్రయత్నిస్తున్నది ఈ తగాదా పరిణామంగా ఎన్ని నూనె నౌకలు అబడాన్‌వద్ద నిలిపివేయబడినవని నూనెసంస్థ ప్రకటించలేదు

వీరోజుకారోజు నూనె విక్రయించగా వచ్చే సొమ్మును ప్రభుత్వంపేరిట బ్యాంకులో జమకట్ట వలసినదని సెల్సు మేనేజరుకు సూచించినట్లు నూనెసంస్థ అధికారులు చెప్పారు. ఈ విషయంలో నూనెసంస్థ ప్రభుత్వానికి తన అక్షేపణ తెలియపరుస్తుంది

క్రిందటి గురువారంనాడు పర్షియనులు అనుమతి లేకుండా నూనెసంస్థ కార్యాలయాలలో ప్రవేశించడంపై ప్రధాన ప్రతినిధి రిధర్డు సెడాక్ ప్రభుత్వానికి తన తీవ్రమైన అక్షేపణ తెలియపరిచారు

పర్షియా వైఖరి మార్పు చెందకపోతే అబడాన్‌లోని నూనె రిఫైనరీ మూసివేయవలసి వస్తుందని బెదరిస్తూ బ్రిటిష్ ప్రతినిధివర్గం వారు లండన్‌కు బయలుదేరడానికి ముందు ప్రభుత్వానికి ఒక లేఖ బంపారు

దానికి పంపిన సమాధానంలో అర్థకశాఖా మంత్రి అలీవర్తే ఇలా తెలియపరిచారు -

కొరియాకు అదనపు బలాలను పంపాలని జాతీయ చైనాతో సహా 39 రాజ్యాలకు సమితి విజ్ఞప్తి

యునైటెడ్ నేషన్స్, జూన్ 23: కొరియాకు అదనపు సైన్యాలు కావాలని అమెరికా చేసిన విజ్ఞప్తిని సమితి, 39 సభ్య రాజ్యాలకు అందచేసింది ఇందు జాతీయచైనా గూడా వున్నది

సమితి కార్యదర్శి వాల్డ్‌లో వున్నందున ఆయన తిరిగివచ్చే సమితి కార్యాలయం ఈ విజ్ఞప్తిని ఈ అన్ని దేశాలకు అందజేసింది అమెరికా సమితి తిరగవ కొరియా యుద్ధాన్ని కడుపుతున్న హోదాతో ఈ విజ్ఞప్తిని సమితికి అందజేసింది

పోతే, ఇక ఈ విజ్ఞప్తిని, సమితి కార్యాలయం కొరియాలో సమితి చర్యను బలపరచి, ఇంతవరకు ఎట్టి సహాయమూ పంపని రాజ్యాలన్నిటికి అందజేసింది ప్రస్తుతం కొరియా పోరాటంలో పాల్గొంటున్న 16 రాజ్యాలకు, సోవియట్ యూనియన్‌కు, దాని ఉపగ్రహ రాజ్యాలకు ఈ విజ్ఞప్తి పంపబడలేదు

కొరియాలో దురాక్రమణదారులు సమితి సేనలతో పోరాడుతూ వున్నంతకాలమూ, అచ్చట సమితి బలాలను బలపరచవున్న విషయాన్ని దృష్టిలో వుంచుకొని, ఈ ప్రార్థనను, సభ్య రాజ్యాలవారు పరిశీలించాలనీ కార్యదర్శి వీ వ్రాసిన ఉత్తరంగూడా ఈ విజ్ఞప్తితో పంపబడింది.

భాషారాష్ట్రనిర్మాణోద్యమాన్ని ఇప్పుడు ప్రతిఘటించడం వివేకవంతంగాదు

కేంద్రవర్కు శాఖామంత్రి గాడ్గిల్ ఉద్ఘాటన

పూనా, జూన్ 23 · పరిపాలనా చక్రానికి కడిదుడుకులు రానీయకుండా భాషా రాష్ట్ర నిర్మాణ కార్యక్రమాన్ని 'క్రమేపీ' ఆచరణలో పెట్టాలని భారత ప్రభుత్వ మంత్రి శ్రీ గాడ్గిల్ గారు నేడిక్కడ చెప్పారు

అనేక రాష్ట్రాలలో 80 సం॥ మంది రాజకీయులకు జీవంపోసిన భాషా రాష్ట్ర నిర్మాణ ఉద్యమాన్ని ఇప్పుడు ప్రతిఘటించడం నెత్తో అని వ్యక్తులు చెప్పేరు శ్రీ తారిపాలనా సభ్యులనుడు వందినము లర్పించానికి వీలు లేదని గాను. తో గారు

భాషారాష్ట్రవాది కర్ణాటకమునుండి ఆయన యిప్పుడే తిరిగి వచ్చారు. కర్ణాటకంలో అందరి దృష్టులు ఒక్క సంయుక్త కర్ణాటక నిర్మాణ సమస్యపైనే అన్నమైవున్నవని ఆయన అన్నారు సంయుక్త కర్ణాటక రాష్ట్రము నిర్దిష్టమైందని కర్ణాటకంలో అందరు తలస్తున్నట్లు కనిపిస్తున్నదని ఆయన చెప్పుతూ, భారత ప్రభుత్వమువారు మైసూరును ఇతర కర్ణాటక భాగములతో కలిపివేసి కర్ణా

(2-వ పేజీ చూడుడు)

ఆసియాలో కమ్యూనిస్టు విజృంభణాన్ని కొరియా యుద్ధం అరికట్టింది

సమితి సేనాని జనరల్ రిడ్జివే అభిప్రాయం

టోకియో, జూన్ 25 · ఆసియాలో కమ్యూనిస్టు విజృంభణాన్ని కొరియాయుద్ధం అరికట్టింది అని సమితి సర్వసేనాని జనరల్ రిడ్జివే నే డిచ్చట జరిగిన కొరియాయుద్ధ ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడుతూ పేర్కొంటిందారు

కొరియాలో సమితిసేనలు తాము చేయగల్గింది ఏమిలేదని తెలిసిగూడా వారింకా ఎందుకు ఈ దురాక్రమణ కాండ్యాన్ని కొనసాగిస్తున్నారో తనకు అర్థంకాకుండా వున్నదని జనరల్ రిడ్జివే ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

చైనా కమ్యూనిస్టులు తమకిప్పుడు వుండు కొనినతాహత్తుతో సమితి సేనలను నాశనం చేయడంకూడ అట్లా వుంచగా, వారిని కొరియానుంచి వెడల పడపడమే కష్టం అన్న సంగతిగూడా తెలిసివుండాలి అని ఆయన అన్నారు

అదీకాక, రష్యానుంచి చైనా కమ్యూనిస్టులు తాను ఆశిస్తున్న సహాయాన్ని పొందడం గూడా అనుమానాస్పదంగానే కన్పిస్తున్నదని ఆయన భావించారు మంచూరియా మీద కన్నులువేసివున్న రష్యా, ఆయుధాలు విమానాలు అమ్మి సరఫరాచేసి కమ్యూనిస్టుచైనాను కక్షితంతం చేస్తుందా అన్న అనుమానాన్నిగూడా జనరల్ రిడ్జివే ఈ సందర్భంలో వెల్లడించారు. చైనా కమ్యూనిస్టులకు ఈ విషయంలో త్వరలోనే తెలియకలదనిగూడా ఆయన ఆశించారు.

కొరియా యుద్ధంవరకూ తెగకెలలేగిన కమ్యూనిస్టు ప్రవాహం, ఈ యుద్ధంతో తిరోముఖం పట్టిందని సుప్రీం కమాండర్ వెల్లడి చేసారు. అదీకాక, కమ్యూనిస్టులు తమ అకయ సిద్ధిలోపం పాయుధ బలాలను వినియోగించ నిశ్చయించుకొన్నట్లు ఈ యుద్ధం ఋజువు చేసింది అన్నారు.

అచిసన్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 24: కొరియాలో సమితి చర్యలు ఫలోన్ముఖాలైనట్లు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ వర్ణించారు.

కొరియా సమితి బలాలు దురాక్రమణ పరాధూతం చేశాయి కమ్యూనిస్టు తమ లక్ష్యాన్ని అచ్చట సాధించలేకపోయినారు. అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుల శాంతి ఉద్యమం అంతరార్థం ఏమిటో గూడా ఈకొరియా యుద్ధంబట్ట బయలుచేసిందని అచిసన్ ఉద్ఘాటించారు. మాటల్లో శాంతి చేతల్లో యుద్ధం ఇది ఆవుద్యమలక్ష్యం స్వతంత్రప్రజాస్వామ్యాలు ఈ బండారాన్ని బట్టబయలు చేసాయి అన్నారు

సింగ్మన్ రీ ఉపన్యాసం

పూసాన్ జూన్ 23 కొరియాయుద్ధ ప్రథమవార్షికాన్ని పురస్కరించుకొని ఒక ప్రకటనచేస్తూ దక్షిణకొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీ కమ్యూనిస్టులను యాలూనది అవతలకు పారద్రోలేదాకా శాంతి అంటూ వుండదని స్పష్టంచేసారు

త్వరలో కొరియాయుద్ధం అంతమై, దేశంలో శాంతి నెలకొనగలదని, కొరియన్లంతా ప్రార్థనలు చేస్తున్నారని ఆయన ఈ ప్రకటనలో అన్నారు.

కొరియాలో విమానయుద్ధాలు

టోకియో, జూన్ 24: గడిచిన 12 నెలలుగా కొరియాలోజరిగిన యుద్ధంలో సమితి విమానాలు 223 శత్రువులచేసినట్లు అమెరికా దూరప్రాచ్య విమాన బలంవారు ప్రకటించారు.

ఈ వ్యవధిలో సమితి విమానాలు 246 నష్టమై పోయినట్లూ, 857 మంది వైమానికులు చనిపోయినట్లూ, కమ్యూనిస్టు విమానాలు 891 నాశనం చేయబడినట్లు ఈ ప్రకటనలో వెల్లడి చేయబడింది.

పోతే ఇకయుద్ధంలో సైన్యానికి అండగా వుండిన్నీ, శత్రుస్థావరాలమీద దాడిచేసిన్నీ ఈ విమానబలం కమ్యూనిస్టులకు కల్గించిన నష్టాల వివరాలు ఈ విధంగా వున్నాయి: 1 లక్ష 20 వేల కమ్యూనిస్టుసైన్యం కనీసం సంహరించబడింది. 1695 టాంకులు, 24500 బళ్లు, 14200 రైలు వాగన్‌లు, 125000 భవనాలు నాశనం చేయబడినాయి. 218 రష్యన్ జెట్ విమానాలు పడగొట్టబడినాయి

కొరియాలో చైనా జాతీయ పక్ష సేనల నిషేధం

అమెరికను ప్రభుత్వ సంకల్పం

ఐక్యరాజ్య సమితి, జూన్ 23: చైనా జాతీయ ప్రభుత్వ సేనలను అవగా ప్రస్తుతము ఫార్మోజా దీవిలో ఉన్న చాంకైషేకుగారి సేనలను కొరియా యుద్ధరంగములో పోరాడుటకై పంపించ దలచినప్పటికీ అమెరికా అందుకు సమ్మతింపదు అని అమెరికను ప్రభుత్వప్రతినిధి యొకరు నేడు చెప్పిరి. కొరియాలో పోరాడుటకై అయిక్యరాజ్య సమితికి సహాయంగా సమితిలో చేరిన రాజ్యాలను కోరడమైనది చైనా జాతీయ ప్రభుత్వము కూడా సమితిలో సభ్యత్వంకల రాజ్యమైనందువల్ల 38 వేల సేనను తాను ఫార్మోజా నుండి పంపుటకు సిద్ధంగా ఉన్నానని సమితికి చాంకైషేకు తెలియచేసెను. కాని ఆ సేనను కొరియాకు పంపుటకు అంగీకరించలేదు

కమ్యూనిస్టుచైనా ప్రభుత్వము సక్రమమైన పద్ధతి యని బ్రిటను మొదలగు కొన్ని దేశాలు పరిగణించెను. అట్టి రాజ్యాలవారు చైనా జాతీయ ప్రభుత్వ సేనలు కొరియా రంగంలోనికి పంపిచ్చి చైనా కమ్యూనిస్టు సేనలతో తిరిగి పోరాటము సాగకుండడంవల్ల అనేక రాజకీయ సమస్యలు బయలుదేరగలవని భయపడుచున్నారు. కొరియాలో జరిగేయుద్ధం సమితి తరపున జరుగుచున్నది గనుక సమితిలో చేరిన అనేక రాజ్యాలు అనుమతించినదనే తప్ప చైనా జాతీయ ప్రభుత్వ సేనలను కొరియా రంగంలోనికి రానిచ్చుటకు వీలులేదు. అదిన్నీగాక, ఫార్మోజా దీవిని రక్షించుటకు అచట సేనలు కొన్ని ఉండితీరాలి అచటి సేనలనుతొలగిస్తే కొత్తలను సమకూర్చుటకు ఫార్మోజాలో అవకాశం అతి పరిమితంగా ఉంది కొరియా రంగంలోని ఫార్మోజానుంచి సేనలను పంపిస్తే యీ సేనలకు ఆయుధ సామగ్రులను సప్లయి చేయడం అనేక చిక్కులతోకూడిన విషయం ఈ కారణాలవల్ల కొరియా రంగములో చాంకైషేకు తాలూకు చైనాజాతీయ ప్రభుత్వ సేనలను ప్రవేశింప నిచ్చుటకుగాని, యుద్ధం చేయనిచ్చుటగాని కూడదని అమెరికా ప్రభుత్వాభిప్రాయమై యున్నదనిఅమెరికను ప్రభుత్వ ప్రతినిధి నేడు చెప్పెను.

యుద్ధనివారణకు కొత్త పంథాలో కృషి చేయాలి

సమితి విద్యావిజ్ఞాన సంస్థలో చైనాకు ప్రాతినిధ్యమివ్వాలని డా॥ రాధాకృష్ణన్ ఉద్బోధ

ప్యారిస్, జూన్ 23 'యుద్ధము అనివార్యంకాదని చిలుక పలుకులు పలుకుటవల్ల ప్రయోజనం లేదు. క్రొత్త పంథాలో మహత్తరమైన కృషి చేయకపోతే యుద్ధం అనివార్యమే అవుతుందిఅని 64 దేశాలవారు సమావేశమైయున్న ఐక్యరాజ్యసమితి విద్యా విజ్ఞాన శాస్త్రీయసంస్థసభలో ఉపన్యసిస్తూ రష్యాయందలి భారతరాయబారి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు నేడు చెప్పారు.

కమ్యూనిస్టుచైనా యెడల ఉదారంగా ప్రవర్తించాలనీ, కమ్యూనిస్టు చైనాను సమితి విద్యావిజ్ఞాన శాస్త్రీయ సంస్థలో చేర్చుకోవాలనీ డా॥ రాధాకృష్ణన్‌గారు ఉద్బోధించారు కమ్యూనిస్టు చైనాను కులభ్రష్టునిగా అంటరానివానినిగా, దురాక్రమణ చేసే పాపిగా చూస్తూ ఆదేశం కొరకప్రదంగా వ్యవహరించడం లేదని అంటున్నాము

కమ్యూనిస్టుచైనా యెడల మనం ఎక్కువ ఉదారభావం చూపవలసి యున్నది ఉదారత్వమే ప్రకృతమైన రాజ్యతంత్రము ఉదారత్వమే ప్రకృతమైన రాజనీతి రాగద్వేషములను విధిగమించి ఏది ధర్మమో దానిని మనము చేసెదముగాక!" అని డా॥ రాధాకృష్ణన్‌గారన్నారు

ప్రస్తుత సమయమున ప్రపంచంలో ద్వేషము హెచ్చుతున్నదని, దౌర్జన్యము విలయతాండవం చేస్తున్న యుగంలో మనము జీవిస్తున్నామని, యుద్ధ సన్నాహాలు విరివిగా జరుగుతున్నవని డా॥ రాధాకృష్ణన్‌గారు అన్నారు. ఆత్మావాళన నాంధ మూన పరోక్షిని ఆవేశించివట్లున్నదన్నారు ఇట్టి పరిస్థితులలో యుద్ధం అనివార్యం కాదని పదేపదే చెప్పుతుండడంవల్ల ప్రయోజనం లేదని, యుద్ధాన్ని వారించడానికి క్రొత్త పంథాలో మహత్తరమైన కృషి జరగాలని డా॥ రాధాకృష్ణన్‌గారన్నారు హృదయ పరిశోధనకు, ఉదారభావంతో వ్యవహరించడానికి యిది సమయమన్నారు. శాంతి స్థాపనకు అనువగు పరిస్థితులను కల్పించడానికి యిప్పుడు మనం అవకరంగా ఉన్నట్లు గోచరిస్తు ఉన్నదని సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు, పద్మభూషణ రాయబార సంఘాధ్యక్షుడు అయిన నజ్రుల్లా ఎంటెజామ్ చెప్పారు.

విశేషమైన ప్రాధాన్యమున్నదని సమితి సైన్యాధికారుల వ్యాఖ్య

టోకియో, జూన్ 24 · సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ చేసిన ప్రతిపాదన లోగడ కమ్యూనిస్టులు చేసిన కన్నా ఎక్కువ శ్రద్ధతో పరిగణించదగినదిగా గోచరిస్తున్నట్లు ఇక్కడి సమితి సైన్యాధికారులు ఈరోజున ప్రకటించారు.

మిత్రరాజ్యాల ఆక్రమణ సంఘంలోని బ్రిటిషు ప్రతినిధి కర్నల్ విలియమ్ హాడ్డిసన్ ఇలా చెప్పారు "ముఖ్యంగా కొరియా యుద్ధ వార్షికోత్సవ సమయంలో జరిగిన ఈ ప్రతిపాదనకు విశేషమైన ప్రాధాన్యమున్నది. చైనా బలాలకు సంభవించిన అపాయమైన పరిస్థితులకు ఇది తార్కాణం."

అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 23: సోవియట్ ప్రతినిధి మాలిక్ "ప్రచారానికిగాక, వాస్తవంగా దానిని అమలుపరచాలనే ఉద్దేశ్యంతోనే అట్టి ప్రతిపాదన చేసినట్లయితే" ఆ ప్రతిపాదన ప్రాతిపదికగా కొరియాలో పోరాటం నిలుపుచేయడానికి అమెరికా సంసిద్ధంగా ఉన్నట్లు విదేశాంగశాఖ నేటిరాత్రి ప్రకటించినది.

ఉభయ పక్షాలవారు ఏ విధంగా చర్యలు జరుపవలసినదికూడా రష్యా వివరించవలసి ఉన్నదని విదేశాంగశాఖ సూచించినది

విదేశాంగశాఖ ప్రకటన చేసేముందు విదేశాంగ మంత్రి ఎచిసన్‌తోను, వైట్‌హౌస్‌తోను సంప్రతింపులు జరిగినది

అధ్యక్షుడు ట్రూమన్ ఈరోజున కొరియా యుద్ధ వార్షికోత్సవ సందర్భంలో టెనెస్సీలోని టల్లహోమాలో ప్రసంగించనున్నారు ఆసందర్భంలో ఆయన సోవియట్ ప్రతినిధి మాలిక్ ప్రతిపాదనపై వ్యాఖ్యానిస్తారని తెలుస్తున్నది

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని వ్యాఖ్య

సోవియట్ ప్రతిపాదన ప్రోత్సాహకరంగా ఉన్నట్లు గోచరిస్తు ఉన్నదని సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు, పద్మభూషణ రాయబార సంఘాధ్యక్షుడు అయిన నజ్రుల్లా ఎంటెజామ్ చెప్పారు.

ఉభయపక్షాలవారు చర్చలు జరపాలని రష్యా ప్రతిపాదన

సోవియట్ ప్రతినిధి మాలిక్ ప్రసంగం పట్ల వివిధవర్గాల విశేషశ్రద్ధాసక్తులు

సమితి కేంద్ర కార్యాలయం, జూన్ 23: కొరియా యుద్ధంలో పాల్గొంటున్న ఉభయ పక్షాలవారు సమావేశమై, 38 వ అక్షాంశరేఖ సరిహద్దుగా యుద్ధం నిలుపు చేయడానికి ఒడంబడికజరుపుకొనేవిషయమై చర్చించాలని సోవియెట్ యూనియన్ ఈ రోజున ప్రతిపాదించినది.

సమితిలోని సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు జాకోబ్‌మాలిక్ నేడు రేడియోలో ప్రసంగిస్తూ పై ప్రతిపాదన చేశారు. ఆయన ఇంకా ఇలా ప్రకటించారు -"కొరియాలో జరుగుతున్న పోరాటం ఈనాటి సమస్యలన్నిటిలో మహాజటిలమైనది ఈ సమస్యను పరిష్కరించవచ్చునని సోవియెట్ ప్రజలు విశ్వసిస్తున్నారు

"ఇందుకుగాను ఆ యుద్ధంలో పాల్గొంటున్న ఉభయపక్షాలవారు తమ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి అంగీకరించవలసిఉన్నది. కొరియా వివాదం అంతిమ పరిష్కారానికి ప్రాతిపదికగా యుద్ధం విరమించడానికి, 38 వ అక్షాంశరేఖ సరిహద్దుగా అంగీకరించి సైన్యాలు ఉపసంహరించడానికి ఉభయపక్షాలవారుచర్చలు ప్రారంభించవలసి ఉన్నది.

"కొరియాలో పోరాటం నిలిపివేయాలని ఇరుపక్షాలవారు వాస్తవంగా కోరుతున్నట్లయితే, యుద్ధవిరమణ జరగడం సాధ్యం కొరియాలో శాంతి నెలకొల్పడానికి ఈ సూత్రం త్యాగమైన అవసరం

అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 23: సోవియెట్ ప్రతినిధి మాలిక్ "ప్రచారానికిగాక, వాస్తవంగా దానిని అమలుపరచాలనే ఉద్దేశ్యంతోనే అట్టి ప్రతిపాదన చేసినట్లయితే" ఆ ప్రతిపాదన ప్రాతిపదికగా కొరియాలో పోరాటం నిలుపుచేయడానికి అమెరికా సంసిద్ధంగా ఉన్నట్లు విదేశాంగశాఖ నేటిరాత్రి ప్రకటించినది.

ఉభయ పక్షాలవారు ఏ విధంగా చర్యలు జరుపవలసినదికూడా రష్యా వివరించవలసి ఉన్నదని విదేశాంగశాఖ సూచించినది

విదేశాంగశాఖ ప్రకటన చేసేముందు విదేశాంగ మంత్రి ఎచిసన్‌తోను, వైట్‌హౌస్‌తోను సంప్రతింపులు జరిగినది

అధ్యక్షుడు ట్రూమన్ ఈరోజున కొరియా యుద్ధ వార్షికోత్సవ సందర్భంలో టెనెస్సీలోని టల్లహోమాలో ప్రసంగించనున్నారు ఆసందర్భంలో ఆయన సోవియెట్ ప్రతినిధి మాలిక్ ప్రతిపాదనపై వ్యాఖ్యానిస్తారని తెలుస్తున్నది

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని వ్యాఖ్య

సోవియెట్ ప్రతిపాదన ప్రోత్సాహకరంగా ఉన్నట్లు గోచరిస్తు ఉన్నదని సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు, పద్మభూషణ రాయబార సంఘాధ్యక్షుడు అయిన నజ్రుల్లా ఎంటెజామ్ చెప్పారు.

విశేషమైన ప్రాధాన్యమున్నదని సమితి సైన్యాధికారుల వ్యాఖ్య

టోకియో, జూన్ 24 · సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ చేసిన ప్రతిపాదనలో గడ కమ్యూనిస్టులు చేసిన కన్నా ఎక్కువ శ్రద్ధతో పరిగణించదగినదిగా గోచరిస్తున్నట్లు ఇక్కడి సమితి సైన్యాధికారులు ఈరోజున ప్రకటించారు.

మిత్రరాజ్యాల ఆక్రమణ సంఘంలోని బ్రిటిషు ప్రతినిధి కర్నల్ విలియమ్ హాడ్డిసన్ ఇలా చెప్పారు "ముఖ్యంగా కొరియా యుద్ధ వార్షికోత్సవ సమయంలో జరిగిన ఈ ప్రతిపాదనకు విశేషమైన ప్రాధాన్యమున్నది. చైనా బలాలకు సంభవించిన అపాయమైన పరిస్థితులకు ఇది తార్కాణం."

కొరియాలో యుద్ధాన్ని ఆపాలి

అమెరికా రాయబారి కార్యాలయం ముందు నినాదాలు

న్యూఢిల్లీ జూన్ 23 దాదాపు 50 మంది నేడు అమెరికా రాయబారి కార్యాలయం ముందుకేరి, కొరియాలో యుద్ధాన్ని ఆపవలసిందిగా నినాదాలు చేసారు

కొరియా యుద్ధవార్షిక సందర్భంగా డెమోక్రాటిక్ యువజనసంఘం వారు, విద్యార్థి ఫెడరేషన్‌వారు ప్రదర్శనాలను ఏర్పాటు చేసారు ఈ ప్రదర్శకులు, "అమెరికన్ ఇంపీరియలిజం వళించాలి, కొరియాలో యుద్ధం ఆపాలి, అని అకార్యాలయం ముందు నినాదాలు చేసారు.

కొరియా యుద్ధం

సమితి విమానాల ఉధృతి

టోకియో, జూన్ 24 కొరియా మధ్య రంగం తూర్పు భాగంలో కొరాంగ్ పోరికి ఈశాన్యంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టులు వెనుకంజ వేశారు. ఇదేవిధంగా యాంగవద్ద జరిగిన పోరాటంలో సమితిసేనలు వెనకడుగు వేసారు

ఛోర్వాన్‌కు ఈశాన్యంగానూ, ఇంచేకు ఉత్తరంగానూ, కమ్యూనిస్టులు ఎదురుదాడులు సాగించారు గాని, సమితిబలాలు ఆ దాడులను పరాధూతం చేసాయి.

సమితి విమానాలు నిన్న ఉత్తర కొరియాలో 9 విమానాశ్రయాలమీద దాడులు చేసాయి మేగైన్ విమానాలు కొట్లమీద ట్రక్కులమీద దాడులు సాగించాయి. వాన్‌సాన్‌కు పశ్చిమంగా అమెరికన్ బాంబరును కొన్ని విమానాలు ఎదుర్కొన్నాయి గాని, ఆ బాంబరు సురక్షితంగా బయట పడింది.

కంట్రోళ్లను సడలించడం పనికిరాదు

కాంగ్రెస్‌కు ట్రూమన్ విజ్ఞప్తి

వాషింగ్టన్ జూన్ 23: ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని అరికట్టడానికి అర్థికమైన కంట్రోళ్ళ

రష్యాపై అమెరికా ఆరోపణ

(1 వ పేజీ తరువాయి)

నిశ్చయించినదంటూ వచ్చిన వార్తలను అమెరికా విదేశాంగశాఖ ఈ రోజున ఖండించినది

అమెరికా బైఖరిని వివరిస్తూ, ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ నేపిన ప్రతిపాదనలను రాయబారాలకు ప్రాతిపదికగా పర్షియా అంగీకరించాలని కోరుతున్నట్లు విదేశాంగ మంత్రి ఎచిసన్ క్రిందటి బుధవారం ప్రకటించారు.

ఈ బైఖరిలో మార్పేమీ లేదనికూడా విదేశాంగశాఖ సూచించినది

అమెరికా అభ్యర్థన

న్యూయార్కు, జూన్ 23 పర్షియాలో నూనె పరిశ్రమ నిర్వహిస్తున్న ప్రతినిధులకు రాయబారాలు జరపడానికి పంపబడిన ప్రతినిధులను కూడా పర్షియాలోనే ఉంచవలసినదని అమెరికా బ్రిటన్‌ను కోరుతున్నట్లు వాషింగ్టన్ నుండి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది ఉభయ పక్షులవారికి సంతృప్తికరమైన ఒడంబడిక కుదురుతుందని అమెరికా ఆశిస్తున్నది

పర్షియాలో పరిస్థితి ఏవిధంగా ఉన్నప్పటికీ, అక్కడినుండి పశ్చిమ యూరపు రాజ్యాలకు జరుగుతున్న నూనె సరఫరా నిలచిపోకుండా చేయాలని అమెరికా కోరుతున్నది

ఈ అభిప్రాయాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి, టెహరాన్‌లోని బ్రిటిష్ ప్రతినిధులకుకూడా తెలియ పరచడమైనది.

సరిగా ఇదేసమయంలో అమెరికానుండి ఋణం తీసుకోవడానికి అంగీకరిస్తున్నటు పర్షియా తెలియ పరిచినది.

పర్షియాకు గొక్కం రూపంగా ఋణం ఇవ్వడం జరుగదనీ, కొన్ని అభివృద్ధి ప్రణాళికలకొరకు యంత్రాలు, పరికరాలు, సరఫరా చేయడమౌతుందనీ అధికార వర్గాలవారు చెబుతున్నారు.

రాయబారాలను విడనాడరాదని మౌలానా ఆజాద్ హెచ్చరిక

ప్యారిస్, జూన్ 23 పర్షియా నూనె రాయబారాలను విడనాడడంవల్ల తుహోన్నతులగుతుందని భారతప్రభుత్వ విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్‌గారు నేడిక్కడ హెచ్చరిక చేశారు. రాయబారాలను విడనాడడంవల్ల ప్రపంచశాంతికి తీసని భంగం కలిగే అవకాశమున్నదని అయన వెల్పాడు 'పర్షియన్ ప్రభుత్వము నూనె పరిశ్రమను జాతీయం చేయగోరుతున్నదని వార్తలవల్ల తెలుస్తున్నది. ఈ సిద్ధాంతానికి బ్రిటన్ ప్రతికూలంగా లేదు. ఎడతెగకుండా నూనెతీయడానికి, బాగా నూనెతీయడానికి పర్షియాకు ఆంగ్లో-ఇరానియన్ కంపెనీవారి అనుభవము, అవసరముగా కనిపిస్తున్నది ఇట్టిస్థితిలో రాయబారములే పరిష్కారమార్గము. ఈ రాయబారాలు ఫలించనట్లు పైకి కనబడ్డా వాటిని విడనాడకూడదు జయమంకలిగే వరకూ తమ వాటిని పొగించాలి' అని మౌలానా గారన్నారు.

ఫ్రెంచి జాతీయ గ్రంథ భాండాగారంలో వున్న ప్రాచ్యహస్తలిఖిత గ్రంథాలను మౌలానా ఆజాద్‌గారు పరిశీలించారు. లూదర్ చిత్రవస్తుప్రదర్శన శాలలోని ప్రాచ్యకళా విన్యాసాలనుగూడా మౌలానా ఆజాద్‌గారు శ్రద్ధగా పరిశీలించారు ఐక్య రాజ్య సమితి విద్యా విజ్ఞాన శాస్త్రీయ భద్రత భారత రాయబార వర్గ సాయకుడుగావచ్చిన మౌలానా ఆజాద్‌గారు రేపు ఇస్లాం బూలకు బయలుదేరి వెళ్లుతారు

ప్రపంచ న్యాయస్థాన సభాపతి శోకం

హేగ్, జూన్ 23 పర్షియా నూనె కేసుపై అంతర్జాతీయ న్యాయస్థానం అంతిమంగా తీసుకునే నిర్ణయానికి భంగకరమైన చర్యలు జరుపకుండా పర్షియాను నిరోధించ బలసినదని కోరుతూ బ్రిటన్ పెట్టుకున్న దరఖాస్తు పరిశీలించే నిమిత్తం అంతర్జాతీయ న్యాయస్థానం శుక్రవారం ప్రత్యేక సమావేశం జరపనున్నది.

ఆ మరుసటిరోజు న్యాయస్థానం ఉభయ పక్షాలవారి వాదనను వింటుంది

పర్షియా న్యాయస్థానానికి తనవాదన నివేదించేది లేనిది తెలియదు.

గాడ్గిల్ ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

టక రాష్ట్రనిర్మాణం చేయాలని బొంబాయి కర్ణాటకులు కోరుతున్న కోర్కె ప్రజాప్రభుత్వ పద్ధతికి విరుద్ధమని, అసంతృప్తకరమని కాంగ్రెస్ పక్షాన్ని ఒప్పించడం కష్టమైనదనీ గాడ్గిల్ గారన్నారు

కాంగ్రెసు సభ్యుని నిరశనవ్రతం

న్యూఢిల్లీ, జూన్ 23 మహాకోసలకార్య వర్గంవారు సెరపుతున్న అత్యాచారాలపట్ల నిరసన తెలిపేందుకు మహేశ్ చంద్ర మిశ్ర అనే కాంగ్రెస్ సభ్యుడు పి. ఐ. సి. కార్యాలయంలో 8 రోజులుగా నిరశనవ్రతం చేస్తున్నాడు ఈయన మొత్తం 15 రోజులు ఉపవాసంచేయటానికి దీక్షవహించారు ఈ మధ్య ఈయన డెమాక్రాటిక్ ఫ్రంట్ అనుయాయి అయినట్లు తెలుస్తున్నది.

పత్రికా స్వాతంత్ర్యం: రాజ్యాంగచట్ట సవరణ

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ పరిశీలన

బొంబాయి, జూన్ 23 ఈవేళ యిక్కడ అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ ప్రత్యేక సమావేశంలో అధ్యక్షుడు లాలా దేశబంధు గుప్తగారు వుపన్యసిస్తూ, "రాజ్యాంగానికి ప్రతిపాదించిన సవరణల గురించి పత్రికా సంపాదకుల మహాసభలో సంప్రతింపులు జరపటం కూడా భారత ప్రభుత్వానికి శామర్థ్యం అనిపించిందనీ, స్వతంత్రభారత దేశంలో మొదటి రిపబ్లికన్ ప్రభుత్వపు పరిపాలనలోనే పత్రికా స్వాతంత్ర్య సంరక్షణ కోసం మనమంతా యిక్కడ ప్రత్యేక సమావేశం జరపవలసి రావటం నిజంగా శోచనీయమనీ" అన్నారు

వాక్ స్వాతంత్ర్యాన్ని పరిమితంచేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణవల్ల దేశంలో ఒక అపూర్వమైన విసమావస్థ ఏర్పడింది, అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ మొదటి పర్యాయంగా ఇవాళ ప్రత్యేక సమావేశం జరుపుతున్నదంటే దానికి తగిన అవసరమూ కారణమూ లేకపోలేదు, అని గుప్తగారు అన్నారు.

రాజ్యాంగరచన జరుగుతూన్న రోజుల్లోనే, కాక స్వాతంత్ర్యాన్ని గురించిన సూత్రం మీద పత్రికాసంపాదకుల మహాసభకూ ప్రభుత్వానికీ తర్జన భర్జనలు ప్రారంభమైనాయని, అధ్యక్షులు చెప్పారు అమెరికా రాజ్యాంగంలో మాదిరిగా భారత రాజ్యాంగంలో కూడా వాక్ స్వాతంత్ర్యంతోపాటు పత్రికా స్వాతంత్ర్యానికికూడా భంగం కలగనివ్వమంటూ ప్రత్యేకం ఒక క్లాజు చేర్చాలని 1949 నవంబరులో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజ్ఞప్తిచేయడం, జానిమీద వాక్ స్వాతంత్ర్యంలోనే పత్రికా స్వాతంత్ర్యంకూడా ఇమిడివున్నదనీ, పత్రికా స్వాతంత్ర్యంకోసం మళ్ళీ వేరే ఒక క్లాజు చేర్చటం అనవసరమనీ ప్రభుత్వం హామీ ఇవ్వటం, ఈ హామీతో సంతృప్తిపొంది తాము ఆ క్లాజుకు సమ్మతించడం మొదలుగాగల పూర్వగాథ అంతా గుప్తగారు వివరించుకొని వచ్చారు

1950 డిసెంబరులో జరిగిన పత్రికా సంపాదకుల సమావేశంలో ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఉపన్యసిస్తూ, పత్రికల మీద ఆజ్ఞలూ, నిషేధాలు పెట్టటంకంటే బాటికి పూర్తిగా స్వాతంత్ర్యం ఇచ్చివేసి అందువల్లకలిగే కష్టనష్టాలను భరించటమే మేలనిఅన్నారు ఆనాడు పండిట్ నెహ్రూగారు ఉద్ఘాటించిన ఈ చిరస్మరణీయమైన సూక్తి నా చెవులలో ఇప్పటికీ ప్రతిధ్వనిస్తున్నట్లున్నది. అప్పటిదాకా పత్రికా స్వాతంత్ర్యాన్ని గురించి మాలో ఎవరికైనా యింకా భయభీతులు పిడైనా మిగిలివుంటే, పండిట్ నెహ్రూగారన్న ఆ మాటలతో అవి కొట్టుకుపోయినట్లయింది. కాని వున్నట్టుండి నాలుగు నెలలతర్వాత, రాజ్యాంగ సభ 19(2) వ సూత్రాన్ని ప్రభుత్వం సవరించవలసి వస్తుందని నిశ్చయించి మాకు కలిగిన విస్మయం ఇంతా అంతా కాదు. ఈ విషయాన్ని గురించిన నిజానిజాలు తెలియజేయవలసిందని మేము వెంటనే ప్రభుత్వానికి లేఖవ్రాయటం ఈ పత్రికా సవరణమీద అత్యాశక్తి ప్రభుత్వానికి మాకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల నైపథ్యం పత్రికలకు నేను విడిగా వివరించ నవసరంలేదు.

ఈ ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ పరిశీలించి చూస్తే ఒక్కవిషయం తేటతెల్లం అవుతుంది

పత్రికా సంపాదకుల మహాసభతో తాము అనుసరించిన విషయం గురించి సంప్రతింపులు జరపవలసిన అవసరంలేదనే విపరీత ధోరణిలో ప్రభుత్వం పడిపోయింది ప్రభుత్వం ఈ సవరణలు ప్రతిపాదించేటప్పుడే మహాసభను లక్ష్యపెట్టకూడదని నిశ్చయించుకున్నట్లు కూడా గట్టిగా నిశ్చయించుకున్నట్లు కూడా ఈ ఉత్తరప్రత్యుత్తరాలవల్ల విదితం అవుతుందని ప్రతిచిన్నివిషయంలోను మాతో సంప్రతింపులు జరిపి మా సలహా తీసుకోవాలని కాంగ్రెస్ చరణకుదిగక ప్రభుత్వం ఈ సంస్థ యెడ తన వైఖరిని మా పాత్రిగా ఇలా మార్చివేయటం చాలా విస్మయజనకరంగావుంది. ఈ మార్పుకు కారణం ఏమిటో, ఎవరి సలహా మీద ప్రభుత్వం తన వైఖరిని ఇలా మార్చుకుందో మా కిప్పటికీ అర్థంకావటంలేదు రాజ్యాంగ సవరణలను పరిశీలించటానికి వేసిన సెలెక్టు కమిటీలో పత్రికలతో సంబంధం వున్న పార్లమెంటు సభ్యుణ్ణి ఒక్కణ్ణికూడా నియమించలేదు.

మహాసభ ప్రతినిధులు కొందరు ప్రత్యేకాహ్వానాలుగా సభకు రావచ్చునని కూడా ప్రభుత్వం అంగీకరించింది. కాని ఈ ప్రత్యేక ఆహ్వానాలుకు సాధారణ సభ్యులకూ దాదాపుండని కారణంచేత, మేము ఆహ్వానాన్ని తిరస్కరించాము

19(3) వ సూత్రానికి సవరణప్రతిపాదించామంటే, అదసలు పత్రికలను మనస్సులో పెట్టుకుని ప్రతిపాదించింది కాదని ప్రధానమంత్రి పరిషదిలో నెహ్రూ అన్నారు. పరిషదిలో నెహ్రూ మాటల్లో మాకు పూర్తిగా విశ్వాసం వుంది. కాని ఇలాంటి విశ్వాసాలు కేవలం రాష్ట్రప్రభుత్వాల కీవ్యవస్థ చాలా ప్రబుద్ధకరమని చిరకాలానుభవంవల్ల మాకు తెలిసివచ్చింది. రాష్ట్రప్రభుత్వాలు ఈ అధికారాలను దుర్వినియోగం చేయటమే కన్నా, మరి నిర్వినియోగం చేయడమే ఎక్కువ అవకాశం వుంది ఒరిస్సాలో 1950 వ సంవత్సరపు ప్రజాహక్కుల చట్టంలో బ్రిటిష్‌వారు పెట్టిన ప్రెస్ ఎమర్జన్సీ పవర్స్ ఆర్డరులోవున్న క్లాజులు ఇంచుమించు అన్నీ చేర్చబడ్డాయి ఇలాగే 1950 లో పశ్చిమ బెంగాలు ప్రభుత్వం చేసిన సెక్యూరిటీ చట్టాలుకూడా ప్రెసెన్సార్‌షిప్ విధించడానికీ, ప్రెస్సులను జప్తుచేయడానికీ అధికారం తీసుకుంది.

"1950 మే లో మధ్యభారత ప్రభుత్వం ప్రెస్ ఎమర్జన్సీఆర్డరు అనేకటుంటే ఇలాంటిదే మరొకాదేశం చేసింది"

పత్రికా శాసనాలలో మక్కువైనవాటిని తొలగించి సమగ్రమైన పత్రికా చట్టం ఒకటి తీయాలని చేయగోరుతున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినందుకు కేరబిళ్ళు సుప్తగారు పంతిపం పెలిఱుచ్చారు దేశంలో యీ వాక్ స్వాతంత్ర్య సవరణ గురించి చాలా ఆందోళన బయలుదేరిందనీ, ఈ సవరణను తొలగించడానికి రాజ్యాంగానికి తిరిగిసవరణ ప్రతిపాదించటం అవసరకరం అనీ వేళబంధుగుప్తగారు అన్నారు. దుష్టంగా ప్రవర్తించే పత్రికలను శిక్షించటానికి ప్రస్తుతి రాజ్యాంగంక్రింద కావలసినంత అధికారంవుందనీ ప్రభుత్వం యీ సవరణ ప్రతిపాదించింది దుష్టపత్రికల కోసమేఅయితే, ఈ సవరణతేవలం వ్యర్థంఅనీ గుప్తగారు అన్నారు.

అధ్యక్షుని ప్రసంగం అయినతర్వాత మహాసభ సబ్జక్ట్సుకమిటీగా సమావేశమై 19 (2) వ సూత్రాన్ని సవరించటంవల్ల పరిస్థితిలో వచ్చిన మార్పులగురించి రాత్రి 7-30 దాకా చర్చించింది; సమావేశానికి సి. ఆర్. శ్రీనివాసన్, దేవదాస్ గాంధీ, రామనాథ్ గోయంకా, చపలకాంతి భట్టాచార్య, ఎన్. బటరాజన్, శ్యామలాల్ గాంధీ, ఏ. డి. మణి, టి. ప్రకాశంగారు సభ్యులుగా డ్రాఫ్టింగ్ కమిటీ ఒకటి వేయబడింది

ఈ కమిటీ అదివారంనాడు ప్రొద్దున 9 గంటలకు సమావేశమై సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించే నిమిత్తం కొన్ని తీర్మానాలను సంసిద్ధం చేస్తుంది సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది

పిఠాపురం గారి ప్రసంగం

నేటి మహాసభ సమావేశంలో అధ్యక్షుని ఉపన్యాసానంతరం స్వాగత సంఘాధ్యక్షులు ఎన్. పదానంద్ గారు ప్రసంగిస్తూ, రాజ్యాంగంలో చేసిన మార్పులవల్ల పత్రికా స్వాతంత్ర్యానికి తీవ్రమైన ప్రమాదం వీర్పడిందనీ, రాజ్యాంగాన్ని మళ్ళీ సరిదిద్దినపనిచేయవలసిన బాధ్యత పత్రికలమీద వుందనీ మాకూడా చెప్పారు. "పత్రికా స్వాతంత్ర్యమే అపహృతమైనప్పుడు ఇక మిగతా స్వాతంత్ర్యాలుమాత్రం నిలుస్తాయని వేమ్మకం ఏముందో ఒకటి పోయిన తర్వాత మిగతవి పోవటం నియమమేనని కనబరచుచున్నారు మొదటి పంచవర్షపరణాళిక ఆర్థిక సహాయార్థము 880కోట్ల డాలర్లు మొత్తమును అయారాజ్యాల కొరకే అమెరికా పార్లమెంటు మంజూరుచేసింది ఆ సభకు వాయిదా యీ సెలలో పూర్తి యగునుకాని, కొత్తప్రభకమును మరలా తీసుకొనిచేసే వరకు పాతప్రభకమునకు గడువును అమెరికను పార్లమెంటు పొడిగించుచు తీర్మానం చేయగలదు.

కలకత్తా-కాశీ ఎక్స్‌ప్రెస్‌కు గుడ్సుబండితో సంఘర్షణ

23 మంది గాయపడిరి

పాట్నా, జూన్ 24: బీహారు ఇండియను రైల్వేమీద జాజా - దినాపూరు సెక్షనుమీద భుక్తియార్పూరు స్టేషనుకు కలోవాటా స్టేషనుకు మధ్య ఒక గుడ్సుబండితో కలకత్తా నుంచి కాశీకి పోయేటటువంటి హౌరా-టెహరాన్ ఎక్స్‌ప్రెస్ బండి గతరాత్రి 12-30 గంటలకు ఢీకొట్టుకొన్నది. 23 మంది ప్రయాణీకులకు గాయములయ్యెను అందులో ఇద్దరికి బాగా తీవ్రంగా గాయములైనవి ఈ ప్రమాదం సంభవించుటకు గల కారణమేమిటో దరియాప్తు జరుగుతోంది. పాట్నాకు తూర్పుగా 28 మైళ్ళదూరంలో ఇది జరిగెను

బొంబాయి మెయిలు గాడితప్పింది

బొంబాయి, జూన్ 24 బొంబాయినుంచి మద్రాసు వస్తున్న మెయిలుబండి ఇనాపను, దాని వంటివున్న ఒక మూడో తరగతి పెట్టె, పోర్టెట్, లోనావాలా స్టేషన్ల మధ్య భూపాతం కారణంగా గాడితప్పాయి. ఈ సందర్భంలో నల్లురికి అల్పమైన గాయాలు తగిలినట్లు అధికారికి ప్రకటన వెలువడింది

40మంది ప్రయాణీకులతో విమాన విధ్వంసం

న్యూయార్కు, జూన్ 23. దక్షిణాఫ్రికాలోని జోహాన్సుబర్గునుండి అమెరికాలోని న్యూయార్కుకు బయలుదేరిన 40 మంది ప్రయాణీకులను ఎక్కించుకొనిపోవుచు రాబర్సన్‌ఫీల్డు అనే విమానాశ్రయమునకు 50 మైళ్ళదూరములో క్రిందపడి ధ్వంసమైనట్లుగా కనుగొనబడెను. రాబర్సన్‌ఫీల్డు విమానాశ్రయమునకే ఆ విమానము చేరవలసియుండెను.

ఈ విమానం ఇక్కడ బరిగిపడినట్లుగా సమాచారంలోఉన్న ఒక టూరిస్టు బస పాదిరీ సంఘమువారొక తంతివార్తను పంపిరి. నిన్న ఉదయం ప్రాంతాలకు అఫ్రికాలో గోల్డ్‌కోస్టులోని అక్రానుండి యీ విమానము బయలుదేరింది. అటుపిమ్మట తిరిగి కన్పించలేదు.

తాను దగ్గరనున్న విమానాశ్రయం కన్పించక ఆ విమానము 45 నిముషములు ఇతరు చుండినట్లుగా ఆ విమానమునుండి కడపటి వార్త యొకటి వచ్చినది. దానిలో 81 మంది ప్రయాణీకులు వైమానికులు 9 మంది కలరు. ఇది పాన్ అమెరికను ఎయిర్ వేస్ కంపెనీవారి విమానము. ఆఫ్రికా పశ్చిమతీరాన్తద్వారా సర్వనాశనమైన యీ విమానములోని వారెవ్వరూ బ్రతుకలేదు.

కాశ్మీరు మధ్యవర్తి ఇండియా ప్రయాణం

అయిక్యరాజ్యసమితి, జూన్ 23 కాశ్మీరు వివాద పరిష్కారమునకై మధ్యవర్తిగా వ్యవహరించుటకై ఐక్యరాజ్య సమితిచే నియమింపబడిన అమెరికా మాజీ సెనేటరు డిక్సన్ ఇక్కడ గ్రామోఫోనుతో అమెరికాలో ప్రకటించు ఆయుక్తి రాజ్యసమితి కార్యాలయంలో కాశ్మీరును సంబంధించిన వ్యవహార దస్త్రమును పరిశీలించుచున్నారు తాను ఇండియాకు కాశ్మీరుకు వస్తున్నానని పాకిస్తాను ప్రధాని లియాకతాలీఖాను గారికిని నెహ్రూగారికిని తంతి వార్తలు వ్రాసినారి వారు ఇండియాకు ప్రభుత్వపు అతిథులై యుండవలెనని నెహ్రూగారు స్వాగతమిచ్చుచు జవాబు వ్రాసిరి జూలై 2 తేదీని వారు ఇండియాకువచ్చి నెహ్రూను మొదటిసారిగా కలిసికొని మాట్లాడెదరు. సమితిలోని భారతదేశ ప్రతినిధియగు బి. యన్. రావు గారితో పోయిన శుక్రవారమే మాట్లాడెదరు. సమితి ప్రధాన కార్యదర్శి కార్యనిర్వాహక సహాయోద్యోగియగు అంధ్రదేశస్థుడు ఇటీవల తాము ఇండియాకువచ్చి నెహ్రూతోను పాకిస్తానుకువచ్చి లియాకతాలీఖానుతోను మాట్లాడిన విషయములను గ్రామోఫోనుగారికి వివరించి చెప్పిరి.

యూరపువగైరా దేశాలకు అమెరికా సహాయం

వాషింగ్టన్, జూన్ 23 సైనిక సహాయార్థం యూరోప్రదేశాలకు 524 కోట్ల డాలర్లు, మధ్యప్రాచ్యానికి. ఉత్తరఆఫ్రికాకు (గ్రీస్, టర్కీ, పర్షియాసహా) 41½ కోట్ల డాలర్లు, ఆసియాకు 55½ కోట్లడాలర్లు దక్షిణఅమెరికాకు 4 కోట్ల డాలర్లు అమెరికా ప్రభుత్వం సహాయంచేయ వలెనని అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమాను ఒకప్రకటనను తయారుచేసెను

అర్థికాభివృద్ధి నిమిత్తమై యూరోపుకు 165 కోట్ల డాలర్లు, మధ్యప్రాచ్య ఉత్తరాఫ్రికా 12½ కోట్లు, ఆసియాకు 87½ కోట్లు దక్షిణఅమెరికాకు 2 కోట్ల 20లక్షలు ఇవిగాక యీ వ్యవహారనిర్వహణఖర్చు మొత్తంకింద ప్రత్యేకించబడినది మొత్తముమీద సైనిక సహాయార్థమై 625 కోట్ల డాలర్లున్ను ఆర్థిక సహాయార్థమై 225 కోట్ల డాలర్లున్ను వెరసి 850 కోట్ల డాలర్లు మంజూరు చేయవలెనని కమ్యూనిస్టు ప్రతికూల రాజ్యాలకు తప్ప యితరులందరికీ అర్థబలం చేకూర్చి బలపరచునిమిత్తం "ఆయుధం అహారం" పథకం కింద మొత్తానికి ట్రూమాను తీయాలు చేసెను అమెరికా పార్లమెంటు ఎనుమతిలోను దీనుపై సభలోనుకూడా యీ మొత్తములను చాలా వరకు తగ్గించవలెనే అభిప్రాయము సభ్యులు కనబరచుచున్నారు మొదటి పంచవర్షపరణాళిక ఆర్థిక సహాయార్థము 880కోట్ల డాలర్లు మొత్తమును అయారాజ్యాల కొరకే అమెరికా పార్లమెంటు మంజూరుచేసింది ఆ పథకం వాయిదా సెలలో పూర్తి యగునుకాని, కొత్తపథకమును మరలా తీసుకొనిచేసే వరకు పాతపథకమునకు గడువును అమెరికను పార్లమెంటు పొడిగించుచు తీర్మానం చేయగలదు.

ప్రజావసర సర్వీసుల్లో సమ్మెలు

శ్రీ సి. యం. కొఠారీ నిరసన

మదరాసు, జూన్ 24 భారత వాణిజ్య పారిశ్రామికమండలి అధ్యక్షుడు శ్రీ సి. యం. కొఠారి నిన్న సాయంకాలం గోఖలే హాలులో మదరాసు హోటళ్ల సంఘం 11 వ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించి ప్రజావసర ఉద్యోగాలలో సమ్మెలు మరియు పెట్టటాన్ని తీవ్రంగా నిరసించారు

ప్రజాపద్దులలో పనిచేసే కార్మికులపట్ల ప్రభుత్వ దృక్పథమును విమర్శించుచూ ప్రయోజనం లేనిదేమైనా కొంటలు ఇచ్చే సలహాలను ప్రభుత్వము తాము తమ క్రింది కార్మికులకు అమలుజరుపుటలేదని వారన్నారు

మదరాసు రాష్ట్రంలో ఒకవస్తువుకు పలుమార్లు విక్రయముపన్నును విధించుటను ఆక్షేపించి ప్రజావసర వస్తువులమీద విక్రయముల పన్నును మినహాయించేందుకు వీలుగా పార్లమెంటు ముందువున్న బిల్లును శ్రీ కొఠారీ హర్షించారు భారత వాణిజ్య పారిశ్రామిక మండలి ఫెడరేషన్‌లో సభ్యులుగా చేరవలసిందని హోటళ్ల సంఘమునకు విజ్ఞప్తి చేశారు.

సభారంభమునకు హోటళ్ల సంఘ అధ్యక్షుడు శ్రీ జెకాలాల్ మెనక్జీ శ్రీ కొఠారీకి స్వాగతమిస్తూ విక్రయము పన్ను ఈ రాష్ట్రములో చాలా విసమంగా వసూలుచేస్తోందన్నారు. హోటల్ పారిశుద్ధ్య కమిటీవారి ప్రశ్నావళి ఆచరణయోగ్యముగా లేదనియు ప్రభుత్వము ఈ విషయమును సమాలోచించి వృత్తికి తగిన ప్రశ్నావళి జారీ చేయాలనికూడా వారు సూచించారు

శ్రీ వి. ఆర్. రామనాథఅయ్యర్ హోటళ్ళపరిశ్రమలను విశదపరచి ప్రభుత్వము ఎక్కువగా కల్పించుకొనుటవలన సమర్థత తగ్గి కోలాబార్డ్సు నుండి ఫీర్యాదులకు తావు కలుగుచున్నదన్నారు,

మైజర్ శ్రీ ఎ. ఆర్. కృష్ణ అయ్యర్ సమర్థించిన వార్షిక నివేదికను ఆమోదించారు శ్రీ పి. ఆర్. రామనాథఅయ్యర్‌ను వచ్చే సంవత్సరమునకు అధ్యక్షుడుగానూ, శ్రీ కె. కృష్ణారావును ఉపాధ్యక్షుడుగానూ మరో 18 గురిని కార్యవర్గ సభ్యులుగానూ ఎన్నుకొన్నారు.

శ్రీ వి. ఆర్. అంబిలయ్యర్ అధికారుల తరఫున తెలిపారు

కాశ్మీర్‌లో భూమి సంస్కరణలు

శ్రీనగర్, జూన్ 23: కాశ్మీర్ ప్రభుత్వము తలపెట్టిన భూమి సంస్కరణల కార్యక్రమంలోని మొదటిభాగం యథా నిర్ణీతంగా అమలు జరిగిపోతోంది. కాశ్మీర్ ప్రభుత్వం ఇక ఈ కార్యక్రమంలోని రెండోభాగాన్ని కూడా తయారుచేసి, దీన్నికూడా మొదటి భాగంతోపాటు 1952 ఏప్రిల్ 1 వ తేదీకల్లా పూర్తిగా అమలు జరిపించాలని ఆలోచిస్తున్నది. ఈ కార్యక్రమంలోని మొదటిభాగాన్ని మరి పరిశీలించి ఇప్పటివరకూ సంస్థానంలోని పెద్ద పెద్ద జమీందార్లు రద్దుచేయబడినాయి. భూమిని క్రమంగా జమీందార్ల ఆధీనంలోనుంచి తప్పించి రైతులవశం చేస్తున్నారు. పోతే, రెండోభాగం క్రింద అమలు జరిపే ప్రధానమైన సంస్కరణ నిమిత్తం రైతుకు జమీందారుకు మధ్యవుండే మధ్యవర్తులను తొలగించటం, ప్రస్తుతం కాశ్మీర్ లో రైతుకు జమీందారుకు మధ్య అరకోటి సంబంధములు వున్నాయి. ఈ కొత్త సంస్కరణలద్వారా ఈ మధ్యవర్తు లరదర్శిని తొలగించి నేరు భూమిని సర్వాధికారాలతో రైతుకు దఖలుపరచబడుతుంది.

పంట బాగా పండించిన రైతులకు బహుమానాలు

తలపాగాలుగానూ ఇస్తారట

న్యూఢిల్లీ, జూన్ 23: 1951-52 లో పంటలు బాగా పండించిన రైతులకు ఇచ్చే బహుమానాలలో తలపాగాలు కూడా ఒక అంశం కానలదని తెలుస్తున్నది.

ఈ తలపాగాలు తయారుచేయించడానికి ప్రభుత్వపు రెండు అత్యుత్తమ రూపాయలు ఖర్చు చేస్తుంది

రాధాకృష్ణన్ ఉద్బోధ

(1-వ పేజీ తరువాయి)

కాలం కలదిగ్నాలు. సమాధాన మార్గంలో పయనించు మూడోశక్తిని కొరియాలో మరణిస్తున్నవి బక్కరాజ్య సమితి యుద్ధ సైనికుల పేర ఉద్బోధించారు. ఇట్టి సమాధానపరచడం (కొచ్చుకునడ) విశ్వశాంతిలో గడ్డుస్థితిలో అగిపోకుండ్చు జరగాలని. సమితి విజ్ఞాన శాస్త్రీయ సంస్థలో జాతీయ సైనికుల స్థానముండాలని సమితి ఉపసంఘం చేసిన సలహాను తిరస్కరించుటవల్ల సైనికులందరి అనేకకోట్ల ప్రజలతో సహకారభావన పనిచేయ దానికి అవకాశంకలగకుండ, ప్రపంచ శాంతికి దోహదకలగకుండని రాధాకృష్ణన్‌గారన్నారు 47 కోట్ల సైనిక ప్రజలలో సైనిక జాతీయప్రభుత్వం 70 లక్షలమంది ప్రజలకు మాత్రమే ప్రతినిధిగా వున్నదని డా॥ రాధాకృష్ణన్ చెప్పుతూ నిజక్షేత్రములను గుర్తించకపోవడం భావ్యం కాదన్నారు.

డా॥ రాధాకృష్ణన్‌గారి ఉపన్యాసం పూర్తికాగానే సభాపతులు మమ్మముట్టెట్టు కరతాళధ్వనులు చేశారు

జాతీయ చైనాకే ప్రాతినిధ్య మివ్వడానికి నిర్ణయం

ఫార్మోజా ప్రభుత్వానికే ప్రాతినిధ్యమివ్వాలని సమితిని విద్యావిజ్ఞానసంస్థ అవసరాల సంఘము చేసిన సలహాపై ఈచర్చ జరిగెను డా॥ రాధాకృష్ణన్‌గారి ఉపన్యాసముకు జాతీయ ప్రభుత్వ ప్రతినిధి డా॥ టిన్ ఫాంగ్ - తింగ్ నిర్మించిన మీదట పోటీలేక ఆరిగింది. సభలో చైనీస్ జాతీయ ప్రభుత్వానికే స్థానమివ్వాలనే ప్రతిపాదన 37-9 వోట్లతో అంగీకరించబడింది [illegible] యుగోస్లావియా, ఉరుగ్వే ప్రతిపాదన్నప్పుడూ గత 4 సం॥ [illegible] కూలంగా వోటు చేసినవి. 24 దేశాలు తటస్థంగా వోటు చేయలేదు.

విశాఖపట్నం ఉపఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థి

కందాళ సర్వేశ్వరశాస్త్రి నియామకం

విజయవాడ, జూన్ 24 శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి రాజీనామావల్ల ఖాళీ అయిన విశాఖపట్నం నియోజక వర్గంనుండి అసెంబ్లీ సభ్యత్వ ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కందాళ సర్వేశ్వరశాస్త్రిగారిని నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు తెలియజేశారు

విశ్వనాథంగారి సమాధానం

విశాఖపట్టణం, జూన్ 21 రాష్ట్ర శాసన సభకు విశాఖపట్టణ నియోజక వర్గంనుండి జరిగే ఉపఎన్నికల విషయంలో, కళా వెంకట్రావుగారి సూచనను (శాసన సభలో కాంగ్రెస్ పార్టీతో కలసి ఓటుచేస్తామని ఒప్పుకొంటే) విశ్వనాథంగారు అంగీకరించేయెడల, కాంగ్రెస్ అభ్యర్థిని పోటీకి నిలబెట్టము అని సంజీవరెడ్డిగారు ఆంధ్ర పత్రిక ద్వారా చేసిన ప్రకటనకు తెన్నేటివిశ్వనాథంగారు జవాబు చెబుతూ కళా వెంకట్రావుగారిపద్దనుండి తమకెలాంటి సూచన రాలేదనీ, వారికి తాను వ్రాయనూలేదని అన్నారు, తనకు విశాఖపట్నంతో సంబంధంలేదనీ, యీ ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగానే పోటీ చేయ నిశ్చయించానని పునరుద్ఘాటించారు. పురోభివృద్ధిని కాంక్షించే వారందరితోనూ సహకరిస్తానని, వారి సహకారాన్ని ఆశిస్తానని, న్యాయము, సహేతుకము అయినట్టే, మధ్యతరగతి వీద, హరిజన, వెనుకబడిన జాతి ప్రజలకు తిండి, బట్ట, గృహవసతి కల్పించి, ప్రజాశ్రేయస్సుకు పాటుపడించేటటువంటి, గాంధీ సిద్ధాంతాలకనుగుణమైనటువంటి కార్యక్రమాన్నింటిని బలపరుస్తానని విశ్వనాథంగారు స్పష్టపరచారు

కృష్ణా రిజర్వాయర్

శ్రీ మోటూరి సత్యనారాయణ సూచన

మదరాసు, జూన్ 24: రాష్ట్ర క్షేమం దృష్ట్యా కృష్ణా రిజర్వాయర్ ప్రాజక్టును నిర్మించుట చాలా అవసరమనీ, ఈ డాము నిర్మాణంలో విమర్శ అలస్యము జరిగినా, లేక జరగకపోయుట జరిగినా కష్టాలలో పెట్టే ప్రమాదము సంభవించి కమ్యూనిస్టు ప్రాంతమని పేరుబడినట్టి ఈ ప్రాంతములో కమ్యూనిజం నుండిరక్షించుకుండలేయ కనుక జిల్లాసహా ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము 16 లక్షల యకరములను కొత్తగా సాగుక్రిందికి తెచ్చే కృష్ణా రిజర్వాయర్ ప్రాజక్టు నిర్మాణమునకు వెంటనే పూనుకొనవలెనని పార్లమెంట్ సభ్యుడు శ్రీ మోటూరు సత్యనారాయణగారు విజ్ఞప

కరువు జిల్లాలో దాడులు

తమకేసంబంధమూ లేదని కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

కర్నూలు, జూన్ 21 "పార్టీ పేరిట, దళాలపేరిట మా జిల్లాలో కొందరు దుండగులు దాడులు చేయడం, డబ్బు వసూలు చేయడం, దోపిడీలు సాగిస్తున్నారు. ఈ దుష్కార్యలన్నీ మా జిల్లా పార్టీకి యెలాంటి సంబంధమూ లేదు" అని కర్నూలు జిల్లా కమ్యూనిస్టుపార్టీ నేడు ప్రకటించింది. ఈ చర్యలను అరికట్టటకు తాము సర్వ విధాలా సహకరిస్తామని గూడ పార్టీ స్పష్టీకరించింది.

ఈ జిల్లాలో ప్రముఖులపై మన్న అరెస్టువారంట్లు రద్దు చేయాలనీ, దాడులను వ్యతిరేకిస్తూ కేంద్ర కమిటీ చేసిన ప్రకటనలను దళాలకు అందచేయటకు అవకాశం కల్పించాలని, దాడులు ఆపి తిరిగి వచ్చేదళ సభ్యులనెవ్వరినీ ఏవిధంగా హింసించమని ప్రభుత్వం హామీ యివ్వాలని అరెస్టయిన వారిని విడుదల చేయాలని పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని ఎన్నికల్లో పాల్గొనటకు పార్టీకి అవకాశం కల్పించాలని, ప్రభుత్వానికి యీ జిల్లా పార్టీ విజ్ఞప్తి చేసింది ఈ పనులు ప్రభుత్వం చేస్తే జిల్లాలో శాంతి వాతావరణ మేర్పడేందుకు తాము కృషిచేస్తామని, ప్రభుత్వం యీ పనులను చేయ నిరాకరిస్తే జిల్లాలో ఆరాచక చర్యలకు బాధ్యత ప్రభుత్వానికి అవుతుందని స్పష్టం చేసింది

ప్రెస్సు పనివారల కనీస కోర్కెలు

ఏలూరు జాతీయ ప్రెస్‌వర్కర్ల తీర్మానాలు

ఏలూరు, జూన్ 18: నిన్న నిక్కడ హిందు యువజనసంఘం ఆవరణలో కొప్పులకిట్టి నారాయణగారి అధ్యక్షతనుజరిగిన ఏలూరు జాతీయ ప్రెస్సు వర్కర్ల యూనియన్ 6వ వార్షిక సమావేశములో దిగువ తీర్మానాలు చేశారు:

ప్రెస్సు వర్కర్ల వుద్యోగాలను క్యాటంటీ చేసే విధంగా ప్రభుత్వం శాసనాలు అమలు జరుపాలి. రు 80/- చొప్పున కనీస వేతనాన్ని నిర్ణయించి ప్రభుత్వ స్కేళ్లనుసరించి కరువుభత్యాలను ప్రెస్సు వర్కర్లకు యిప్పించాలి. ప్రతి ప్రెస్సు కార్మికునికి 2 జతలు బోనస గా మట్టాలి షర్టులు రానికి 4 జతల దుస్తులు ప్రతివారికి పుచితంగా యిప్పించాలి ఉచిత వివాహ, వైద్య, గృహనౌకర్యాలు, ప్రావిడెంటు ఫండు, యితర భీమా వసతులు కల్పించాలి.

తమ సంఘ కార్యాలయానికి 300 గజాల ఖాళీ స్థలాన్ని యిప్పించమని మున్సిపల్ కౌన్సిల్ వారిని కోరారు. ప్రభుత్వం నోటీసు చేయబడుతున్నదో యూనియను తరపున అధ్యక్షులు కార్యదర్శులకు స్థానాలు ఇమ్మని కోరారు

నూతన కార్యవర్గ అధ్యక్షుడుగా యల్లాల రామారావు, పుపాధ్యక్షుడుగా దోవారి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా కడలి బాబిరాజు, సహాయ కార్యదర్శిగా తేమాల అప్పలస్వామి, కోశాధికారిగా అక్కర బోయిన నరసింహంగార్లు, సభ్యులుగా మరి 15 మంది ఎన్నికైనారు.

సందేస్టాండర్డ్ స్వేర్‌వర్డ్ పోటీ

రాయచోటి డాక్టరుకు 2వ బహుమతి

కడప, జూన్ 22 రాయచోటిలో రెడ్డి క్లినిక్ ప్రొప్రయిటర్ ఆర్ యస్. యస్. రెడ్డిగారికి సందేస్టాండర్డ్ స్వేర్‌వర్డ్ నెం 8 పోటీలో ప్రథమ బహుమానం 26000/- రులు లభించినట్లు తెలియవచ్చింది (స్వ వి.)

అనకాపల్లిలో యిండ్లస్థలాలకు

పంటభూముల వినియోగం

కలెక్టరుగారికి రైతులవిన్నపం

అనకాపల్లి, జూన్ 21: స్థానిక సహకారసంఘంవారు ఇండ్లనీ మీ త్రం కొన్నులోపల పంటభూములను స్వాధీనపర్చుకొంటున్నందున 200 మంది పేదరైతులు నిన్న సబ్ కలెక్టరువారివద్దకు రాయబారముపంపి ప్రస్తుతమైన పంటభూములను యిండ్లస్థలాలుగా మారనీయవలదనీ మున్సిపల్ ప్రాంతములలో ఉన్న ఎత్తుప్రదేశములు ఆరోగ్యవసతిగుగా వుండునని మొరపెట్టుకొనిరి. ఇంతకంటే ఎత్తు ప్రదేశములు వున్నచో పురపాలక సంఘమునకుగాని సహకార సంఘమువారికిగాని తెలపవలెనని, వారు మాట్లాడితే మా అభ్యంతరము లేదనియు కలెక్టరు చెప్పారు.

(స్వ వి.)

కృష్ణామండల గ్రంథాలయసంఘ

తీర్మానాలు

పామర్రు, జూన్ 19 కృష్ణా మండల గ్రంథాలయసంఘ కార్యనిర్వాహక వర్గంవారు మొన్న మధ్యాహ్నం గోగ్రిపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన సమావేశమై ఈ సంవత్సరమున ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమునకు కృష్ణామండలములో కనీసము 100 సంస్థలను, 200 మంది వ్యక్తులను సభ్యులుగా చేర్పించుటకు; ఇందుకుగా మండల కార్యవర్గ సభ్యులు, 15 గురు సభ్యులను చేర్పించుటకు తీర్మానించారు. కృష్ణామండల గ్రంథాలయ సంఘ పక్షాన విజ్ఞానగోష్ఠుల నిర్వహణానికి కేంద్రముగా విద్యాభవనము (హాలు)ను నిర్మాణ యిందడమైనదికి సెప్టెంబరు నెలలో గుడివాడ తాలూకాలో తాత్కాలిక శిక్షణ శిక్షణ కేంద్రమును నడుపుటకు నిశ్చయించి దానికి కావలసిన ఏర్పాటులను చేయవలసినదిగా కార్యదర్శి గారిని కోరడమైనది.

రిక్షా వాని మోసం

మదరాసు, జూన్ 22: విశాఖపట్నం రెడ్డి (బల్లారి) నిన్న రాత్రి రిక్షా కట్టేంచుకొని సెంట్రలుకి వస్తూవుండగ, రిక్షావాడు ఏదో మాయ మాల పండుకు తీసుకపోయి, అతనివద్దనూ 10 దొంగిలించి పారిపోయెను పోలీసుకి రిపోర్టుచేయగ, చూళయిలో కృష్ణను అను రిక్షావానిని (38) అరెస్టు చేసిరి. దానివద్ద రూ. 4 దొరికినవి.

ప్రభుత్వం - న్యాయశాఖ

వైరుధ్యం

న్యాయశాఖోద్యోగులకు వరదాచారిగారి సూచన

మదరాసు, జూన్ 28 "ఇనుపజేండ్లుగా న్యాయశాఖకు పరిపాలనాధికారంగల ఎగ్జిక్యుటివు శాఖకు వైరుధ్యం ప్రస్ఫుటమగుచున్నది స్వాతంత్ర్యం వచ్చినాక యిది మరీ ఎక్కువయినది న్యాయశాఖ తన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొనుటకు ప్రయత్నించుచున్నది కొలది, ప్రభుత్వంచేసే చట్టాలను కొన్నింటిలో న్యాయస్థానాల జోక్యం లేకుండా చేస్తున్నది, కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు రెండింటిలో యీ వైఖరి స్పష్టమగుచున్నది. ఇట్టి పరిస్థితులలో న్యాయశాఖ అధికారులు తమ యిబ్బందులను తెలుపుకొనుటకు యీ సభ చేయుట వల్ల ప్రయోజన-మగుపడదు మీ కోర్కెలను స్వయంగా ప్రభుత్వానికి విన్నవించుకుంటే న్యాయశాఖకుపెగల వైరుధ్యంవల్ల తప్పక నిరాకరించబడును. కార్మిక సంఘాలవలె ప్రకటించి ఎదురుతిరుగుట, మీ హోదాకు తగిన పనికాదు అందుచే హైకోర్టుద్వారా విన్నవించుకొనుటే ఉత్తమమయిన పని" అని ఎస్. వరదాచారిగారు మాజీ పెడిరలకోర్టు జడ్జి పెడు, మున్నరాష్ట్ర న్యాయశాఖోద్యోగుల ప్రథమ సభ ప్రారంభోత్సవం జరుపుచు సలహా చేసేరు

సభకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారు, న్యా॥ పి పట్టాభి నారాయణరావు మున్నగు జడ్జీలు వచ్చిరి సుమారు 50 మంది ప్రతినిధులు విచ్చిరి శ్రీ మోచర్ల శ్రీ రామమూర్తిగారు స్వాగతోపన్యాసము నందు, యీ సభ కార్మిక సంఘ స్థాపన చేయబడినదనీ ఉద్దేశంతో ఏర్పాటు చేయలేదనియు, న్యాయశాఖోద్యోగులకు ప్రత్యేకమయిన యిబ్బందులనుగూర్చి తీర్మానించి, ఇండియను ఆఫీసరుల సంఘంద్వారా కృషి చేయాలని తలపెట్టితిమనియు చెప్పిరి.

శ్రీ వరదాచారిగారు ప్రారంభోపన్యాసమునందు న్యాయశాఖోద్యోగుల అసౌకర్యాలు పరిష్కరించుటకు, యిబ్బందులు అలోచించుటకు సభ జరుపుట హర్షింపదగినదే గాని, కార్యం సాధించుటకు ప్రభుత్వానికి అంత్యసందేశా లివ్వలేదనియు, పులి ఎంత ఆకలితోనున్న గడ్డి మేయదన్నట్టు, న్యాయశాఖ ఉద్యోగులు తమ గౌరవమునకు తగినట్లు ప్రవర్తించాలనియు చెప్పిరి. న్యాయశాఖకు ప్రభుత్వానికి భేదవచ్చి, హైకోర్టుజడ్జీలు కార్యనిర్వాహ కాధికారులను విమర్శించుటవారు తిరిగి తిరిగి విమర్శించుట చూచి, పర్విసువదిలిన నాకు చాల కష్టం కలిగింది ఇట్టి వాతావరణంలో యీశాఖ ఉద్యోగుల మేర ప్రభుత్వం విసకపోవచ్చు ప్రభుత్వం ఉద్రేకం కలిగించిన, న్యాయస్థానాధి కారులు తమ స్వాతంత్ర్యం ప్రకటించుట కార్యాదగా చేయవచ్చును, న్యాయశాఖ, కార్యనిర్వాహకశాఖ ప్రజలు యీ 3 కలసి మెలసి యుండాలి కాని, కథలో చెప్పినట్లు చేతులు కాళ్లు కడుపుమీద ఆలిగి పని చేయునట్లుండరాదు.

ఎక్కువ జీతాలడిగినపుడు ప్రభుత్వం యొక్క ఆర్థికస్థితి గూడా గమనించాలి ఆర్థిక మంత్రి పరిస్థితుల ఆధారంగా జీతాలు పెంచలేకుండు. ప్రజల దృష్టి ఆధికారం గలవారుపై. అతి కష్టం నుంచి ఎంతో కష్టపడి అధికారులు అయితే అదే గాలి తగిలి ప్రభాతిక్కాలవల్ల పత్రికల సానుభూతి జడతూలతి అరికట్టగలరు. పత్రికలు ప్రజాభిప్రాయాన్ని కొడవజాలవు. ప్రజలలో పోచలిట్టు భావాలు చెప్పుకొనిగలిగి. జడ్జీలకు మనకేలేని జాటూరులెక్కువగ జాలదుగుక తాకు జీతాలు నిర్ణయించుటవల్లనే కనీస వేతన నిర్ణయం, సర్వీసునుబట్టి పెంచుట చేయుట, ఎక్కువగా పెదదుపయోగిరించి పని చేయవలసిన సర్వీసులకువారా జ్ఞానం సంపాదించేందుకు చేసే ఖర్చుకు తగినట్లు జీతాలు నిర్ణయించాలి ప్రభుత్వంవారు రాష్ట్రేంద్ర ప్రభుత్వాల ఆర్థిక విభాగ నిర్ణయ సంఘాన్ని నియమించుచున్నారు. కనుక వారిని హైకోర్టు ద్వారా యీసభవారి కోర్కెలు విన్నవించుట మంచిది"అని చెప్పేరు

అధ్యక్షోపన్యాసం

న్యా॥ పి. పంచ్రాచార్లుగారు, సంఘ ఉపాధ్యక్షులు సభాధ్యక్షత వహించిరి

భారతదేశం స్వాతంత్ర్యం పడసినాక, దానిని కాపాడుకొను సమర్థతపై మనదేశపు యుక్తి అంతర్జాతీయ గౌరవం ఆధారపడియున్నది: ప్రజలు తమ వ్యక్తిగత హక్కుల కన్న దేశంయొక్క మేలు ఎక్కువగ గమనించాలి. పెట్టుకి అంటుగట్టి మంచి ఫలములు పండించునట్లు, సంఘంలో దురాచారాలు తొలగించుటకు కొందరయిన సద్పౌరులగల్గి ఆదర్శవంతులుగ నుండాలి

న్యాయశాఖోద్యోగులు యిట్టి సభలు తరచుజరిపి, తమకలి అన్ని రాష్ట్రాలవారు గలసి అఖిలభారత సభజరిపి, తమ సాధారణ ఇబ్బందులను చర్చించుటగూడ అవసరము

ప్రజలకు న్యాయస్థానములందుగల విశ్వాసమే ప్రజా స్వాతంత్ర్యమునకు పునాది వంటిది నిష్పక్షపాతమగు స్వతంత్ర న్యాయశాఖ వర్గముండుట జీవితభద్రతకి మూలాధారము: మన రాష్ట్రంలో న్యాయశాఖోద్యోగులు తమ నీతి ప్రవర్తనవలన సమర్థతవలన తమహోదామ గౌరవమును పెంపొందించు కొంటున్నారనుటకు సందేహంలేదు. కాని మనరాష్ట్రంలో సబార్డినేట్ న్యాయశాఖోద్యోగుల జీతాలు ఇతర రాష్ట్రాలలోకన్న తక్కువగనున్నవి ఆ విషయం ప్రభుత్వంగమనించాలి న్యాయవిచారణలు ఆలస్యం కాకుండా ముగించుటకు హైకోర్టువారు ప్రయత్నిస్తున్నారు దిగువకోర్టులు, న్యాయవాదులుకూడ ఇందుకు తోడ్పడాలి న్యాయస్థానాలకు సెలవులు తగ్గించాలను సూచన మంచిదికాదు. న్యాయశాఖాధికారులకు తగినవిశ్రాంతి యుండాలి" అని అధ్యక్షులు చెప్పేరు శ్రీ అయ్యస్వామి నాట్టిగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

"ఆంధ్రా నందయాత్ర"

సీతారాంగారి ఆంధ్రరాష్ట్ర ప్రబోధం

కొవ్వూరు, జూన్ 20: వినయాశ్రమ వ్యవస్థాపకులు శ్రీస్వామి సీతారాంగారు, తుమ్మల బసవయ్య, దుర్గాంబ, ఉప్పలూరి వెంకట కృష్ణయ్య, తేలి వెంకటాచలపతి రావు, రాజాసరసింగరావు గార్లతో నిన్న వుదయం యిక్కడకు వచ్చారు సాయంకాలం దొడ్డిపల్లి లక్ష్మీనరసింహంగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో స్వామి జీ ఆంధ్రరాష్ట్ర వుద్యమచరిత్రను వివరించారు ప్రజాభ్యుదయానికి వికేంద్రీకరణ మావశ్యకమనీ, ఆంధ్రరాష్ట్ర స్థాపనమూ, దానిలోపాటు గ్రామస్వరాజ్య స్థాపనమూ జరిగినప్పుడే గాంధీజీ కన్నకలలు నిజమై రామరాజ్య స్థాపనం జరుగగలదనీ అన్నారు వినోభాభావేగారు హైదరాబాదులో నిర్వహించిన "భూదానయజ్ఞ"న్ని గురించి, తదాశయాలను గూర్చి తెలియచేస్తూ, దరిద్ర నారాయణులా భూదానమే సైవేద్యమన్నారు చర్చోదయ సాధనకు ఆంధ్రరాష్ట్రం ప్రతిపదికనే విషయాన్ని ప్రతిపాదించి రాష్ట్రసిద్ధికై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలన్నారు. ఆరంభంలో దొడ్డిపల్లి లక్ష్మీనరసింహంగారు పురవ్యవస్థనిస్తూ శాలువతో జాల కొకసారిగా అపకారాన్ని స్వీకరిస్తూ కాలినడకను ఈ యాత్రను కొనసాగిస్తున్న స్వామిజీ పట్టుదలను వెంకటకృష్ణయ్యగారు తమ పుపన్యాస సందర్భాన ఆంధ్ర రాష్ట్రనిర్మాణంతోపాటుగా అదనపు కరెన్సీ నోట్ల రద్దుకు కూడా ప్రజలు పత్యాగ్రహం జరపాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆంధ్ర రాష్ట్ర సమస్య స్వామీజీతంటి మహనీయుని బలికోరకనుండి, ఆంధ్రులందరూ ఏకమై రాష్ట్రసాధనకు కృషి చేయాలని తేలి వెంకటాచలపతిగారు అన్నారు.

స్వామి సీతారాంగారు పాల్గొనరించిన విధంగా 15-5-51 నాటికి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి పూనుకొనవలసిందిగా భారత ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కె. వి. అప్పారావుగారు చేసిన ప్రతిపాదనను సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. జా॥ నాదెళ్ల వేణుగోపాలంగారు స్వామీజీ గారికి, బృందానికి అభ్యర్థించారు

తన్నవ లక్ష్మీనారాయణ పంతులు గారి సందేశం

గుంటూరు, జూన్ 19. ఆంధ్ర రాష్ట్ర అవతరణమే ముఖ్యోద్దేశ్యముగా ఎంచి వినయాశ్రమ వ్యవస్థాపకులు శ్రీస్వామి సీతారాంగారు రాజమహేంద్రవరం నుండి చెన్నపురి వరకు కాలినడకను యాత్ర సాగిస్తున్నారు ఉన్నవ లక్ష్మీనారాయణ గారు పిలి యూరుద్యమాన్ని ఆశీర్వదిస్తూ తిగువ విధంగా ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఆంధ్రరాష్ట్ర వుద్యమాన్ని అరంభించిన వారిలో ఒకరైన స్వామి సీతారాంగారు యీ నాడు ఆ ఆశయంతో మహా ప్రస్థానం జరుపుతున్నందుకు తమ హార్దాన్ని తెలుపుచున్నాను. 1913 సంవత్సరంలో నిజాయితీగా ఆంధ్రరాష్ట్ర వుద్యమం ప్రదేశంలో ఆరంభమైనదనీ ఆంధ్రరాష్ట్ర వుద్యమం ప్రదేశంలో రాజకీయాలతో సంబంధం లేకుండా కాని యిటీవల అ వుద్యమంలో దురదృష్టవశాత్తు కొన్ని రాజకీయాలు ప్రవేశించాయని లక్ష్మీనారాయణగారు అన్నారు స్వామీజీ సీతారాంగారు గోదావరీ తీరంలో మహా ప్రస్థానాన్ని ప్రారంభించి పది మొదలు పల్లెనుండి పట్టణాల నుండి జన ప్రజాళులు వరుసలు దీరి యా మహా ప్రస్థానంలో కలిసిపోయి ప్రతిరోధలో కొన్ని మంచిపనేసేటంత బైశ్యాలాన్ని పొందాలని ఆశీర్వదించారు

ఆంధ్రోద్యమ పితామహులైన దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారు తమనుంచీ యీ వుద్యమం ఫలప్రదం కావాలని ఆశీర్వదిస్తారని ఆంధ్రోద్యమంలో జీవితాలు అర్పించిన తమ పేరులు జాన్నీవిత్తుల గురువాధాం, జల్లా శేషగిరిరావు, బాపట్ల నారాయణరావు, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పవిత్రాత్మలు పరలో నుండి యీ ప్రస్థానము పై పుష్పవృష్టి కురిపించు, దేవి లక్ష్మీనారాయణగారు తమ ప్రకటనలో చెప్పారు.

అగస్టు హిందీ పరీక్షలకు దరఖాస్తుల గడువు

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ కార్యదర్శి ఉన్నవ కాజగోపాలకృష్ణయ్య గారిలా వ్రాస్తున్నారు

"1951 ఆగస్టునుండి రాష్ట్రభాష పరీక్షలు గూడ ప్రాథమిక, మధ్యమ పరీక్షలతోపాటు ఆంధ్ర ప్రాంతమందును, హైదరాబాదు సంస్థానంలోని తెలంగాణా జిల్లాలయందును ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘము తరపున నిర్వహింపబడుటకు మా కేంద్ర కార్యాలయమైన దక్షిణ భారత హిందీ ప్రచారసభ-మద్రాసువారు అనుమతించినది కనుక పరీక్షలు నిర్వహించుచున్నాము"

"26-8-1951 తేదీన జరుగు హిందీ ప్రాథమిక, మధ్యమ రాష్ట్రభాష పరీక్షలకు హాజరు కావలచినవారు జులై 8 వ తేదీలోగా తమ తమ దరఖాస్తు ఫారములను పీలయినంతవరకు తమ గ్రామమునందలి ప్రముఖ ప్రచారకునికి లేదా "కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసభ, విజయవాడ 2," అను చిరునామాకు పంపవలెను"

ప్రభుత్వోద్యోగుల జీతాలు

మదరాసు, జూన్ 23 ప్రభుత్వోద్యోగులకు జీతాలకి సరిపోవునంత జీతాలు యివ్వకుంటే పరిపాలనా సమర్థత నీతిసెడుపోవునని, ఆర్. సూర్యనారాయణరావు ఎం ఎల్ సి గారు నిన్న సాయంకాలం గోఖలే హాలులో జరిగిన పోస్టు టెలిగ్రాఫ్ పనివారి సభయందధ్యక్షతవహించి నుడివిరి కేంద్ర ప్రభుత్వంవారు ఇస్తున్నంత కరువుభత్యము రాష్ట్ర ప్రభుత్వమువారు తమ ఉద్యోగులకు యివ్వాలనిరి టి యస్ రామానుజంగారు, టి చంగల్వరాయను, మున్నగువారుపన్యసించి నాక; సెంట్రలు సేకరిమను శిక్షణ్యుల ప్రకారం జీతాలిచ్చాలని కోరుచు తీర్మానించబడెను తగవులు పరిష్కరించు నియమించాలని కోరిరి.

అధ్యక్షపదవి నుండి

నన్నవదలిపెట్టండి

టాండన్‌గారికి సంస్థానకాంగ్రెస్ అధ్యక్షుడు బిందూగారి వినతి

హైదరాబాదు, జూన్ 28: హైదరాబాదు ప్రజల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుపదవి నుంచి తనను తప్పించుమని తాను కాంగ్రెసు అధ్యక్షులైన టాండన్ గారిని కోరినట్లు దిగంబరరావు బిందూగారు నేటిరాత్రి పి. టి ఐ. విలేకరికి తెలియజేశారు

తానున్ను జనరల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకోవలసిన సంస్థాన ఎన్నికల సంఘాన్ని ఏకగ్రీవంగా నిర్మాణయిందడం విషయంలో కాంగ్రెసువాదుల మధ్య ఐక్యత కనబడకపోవడంవల్లే, ఎంతోదూర ఆలోచించినమీదటే తామీనిర్ణయానికి వచ్చినట్లు ఆయన వివరించారు

తాము సంస్థాన కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయింది మొదలుకొని ఎన్నికల సంఘ నిర్మాణ విషయమై శ్రీరామానందతీర్థవర్గంవారి కిన్ను, శ్రీ వెంకటరంగారెడ్డివర్గం వారికిన్ను యిబ్బందులు పొడమనూనిన ప్రజాస్వామ్యదాతా జరిగిన సంఘటనల నన్నిటినీ దృష్టిలోనుంచి తాము కాంగ్రెసు అధ్యక్షునికి జ్ఞాపకొన్న పెద్ద ఉత్తరంలో తెలియజేస్తున్నట్లు బిందూగారు చెప్పారు

"ఒక వేళ కాంగ్రెసు అధ్యక్షులు టాండన్ గారు కాదుగూడదు - తమను పదవినుంచి తప్పించడానికి వల్లగాదంటే తాము యథా ప్రకారంగా ఉండిపోతారా?" అని అడిగగా బిందూగారు ఇట్లన్నారు: "అ విషయం అప్పుడు యోచించవలసి యుంటుంది.

లోగ్మిత్రిదిమందికి మించనీకుండా ఎన్నికల సంఘాన్ని నిర్మయించడంలో ఏకగ్రీవాభిప్రాయానికి రండని టాండన్ గారు ప్రదేశ కాంగ్రెసు కమిటీవారిని కోరారు. ఎనిమిదిమంది సంఘమొకటి ఆ మధ్య ప్రకటింపబడింది అఖిల హైదరాబాదు కాంగ్రెసు కమిటీవారు దానిని విరోధించారు ఇదంతా వేళలోనే గ్రూపు పోరు చెలరేగుచూ జరిగిపోయింది. కాని, ఆ సంఘానికి మరొక సభ్యుణ్ణి - తొమ్మిదోవాణ్ణికూడా చేర్చుకోవలెనని స్వామి రామానందతీర్థ వర్గంవారు పట్టుపట్టారు శ్రీ వెంకట రంగారెడ్డి వర్గంవారు అంతకంటే ఎక్కువ గట్టిగా దానిని ప్రతిఘటించారు రెడ్డిగారి వర్గంవారు ఒకటో రెండు కోట్లల్లోనే ధీల్లికి బయలుదేరివెళ్ళి, యిక్కడి యిటీవలి సంఘటనలను విశేషాలను కాంగ్రెసు అధ్యక్షునికి తెలియజేయనున్నారు.

గుడివాడ అగ్నిమాపకదళంవారి

దౌర్జన్యం: 10 మందిఅరెస్టు

గుడివాడ, జూన్ 22: స్థానికఅగ్నిమాపక దళంవారు మే 28 తేదీన స్థానిక గాంధీసేవిమందిరాలు గేటులో టిక్కెట్టుకలెక్షనుకు కొట్టి అల్లరిచేసిన సందర్భంలో నిన్న పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యస్. సి భూషణం గారు, తాలూకా జాగీర్వరరావు, జానపరి కృష్ణమూర్తి మరి 10 మందిని అరెస్టుచేశారు. కేసు ఇంకా దర్యాప్తులో వున్నది.

పులిచింతల ప్రాజెక్టు సభ

నూజివీడు

ఈ 30 తేదీన నందిగామ తాలూకా జగ్గయ్యపేట గ్రామంలో జరుగనుండని ప్రతిపాదించిన పులిచింతల ప్రాజెక్టురైతుల మహాసభ కొన్ని అనివార్య కారణములవలన ప్రస్తుతము నిలుపుదల చేయవలసినదని పశ్చిమ కృష్ణా కాంగ్రెసు అధ్యక్షుడు పేట బాపయ్యగారు ప్రకటిస్తున్నారు.

మదరాసు ట్రాన్సుపోర్టు ఆఫీసరు

ఇంగ్లాండు పర్యటన

మదరాసు, జూన్ 22: మదరాసు ప్రభుత్వ ట్రాన్సుపోర్టు ఆఫీసరు శ్రీ జి సెంగల్ రోయగారు ఇంగ్లాండులో నాలుగు నెలలు పర్యటనం చేయుటానికి సోమవారం కాకు బయలు దేరనున్నారు. ఆయన ఇంగ్లాండులో యీ పర్యటనం చేయుటానికి యస. యస్. ఆర్ టి సి వృద్ధి పథకంలో పి కే వి యస్ అయ్యంగారు వెళ్లుచుండడమే, బస్సింగ్ హోము, బస్సాయిలు, గ్లాస్గో లకు ట్రాన్సు పద్ధతులను డీసిల్ ఇంజిన్ ఉత్పత్తి మరమత్తు మున్నగు విషయాలను వాటి తెలిసికొని కావలెనని యోచించుచున్నారు

ఉద్యోగ వార్తలు

మదరాసు, జూన్ 22 కడప జిల్లా కలెక్టరు జనాబ్ యస్ యస్ ఖుర్షీద్ బి ఏ, బి. ఎల్ ప్రత్యేక ఉపకలెక్టరు యస్. యస్. స్థానానికి పదోన్నతి పొందిన పి. వి. రామచంద్రరావు గారిని, యీ కళాశాలకు ప్రిన్సిపాల్ గానియమించుటకు నిశ్చయించారు కళాశాలనిధికి విరాళాలు సేకరించడానికి కమిటీవారు చురుకుగా కృషిచేస్తున్నారు కళా వెంకటరావు గారు కమిటీకి తాము సర్వవిధాలా సహాయపడతామని హామీయిచ్చారు వెంకటరావు గారు ఆదుర్రోజులపాటు సెంట్రల్ జిల్లా ప్రాంతంలో పర్యటించి సర్వాపురం మీదుగా యివాళ మద్రాసుకు బయలుదేరి వెళ్లారు (స్వ వి.)

బొబ్బిలి పట్టణ కాంగ్రెస్

మాజీ కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యకు ఆలోచన

బొబ్బిలి, జూన్ 19 ఈ పట్టణకాంగ్రెస్ సంఘం నేడు గోవిందరాజుస్వామిగారి అధ్యక్షతన సమావేశమై, యిదివరలో రద్దయిపోయిన పట్టణకాంగ్రెస్ తాలూకా కార్యదర్శులు వగైరా తమకు అప్పగింత పెట్టబడినందున, కొత్తగా మెంబర్స్ పుస్తకాలు వగైరాలను కొని పనిజరుపుటకు తీర్మానించారు

పట్టణకాంగ్రెస్ మాజీ కార్యదర్శి మరుదా వెంకటప్పయ్యగారు, సదరు పట్టణకాంగ్రెస్ తాలూకా కార్యదర్శులు వగైరాలను ఒప్పగింత పెట్టవలని, జిల్లాకాంగ్రెస్ ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులు ఒప్పగింత పెడుతు కోర్కెలను అప్పటప్పు నిరాకరించినందున, వారిపై క్రమశిక్షణచర్య తీసుకోవలసినదిగా జిల్లాకాంగ్రెస్ సంఘమువారు తీర్మానం చేశారు మరొక తీర్మానం చేశారు.

లోగడ పట్టణ కాంగ్రెసు నుండి కొలిపాలనిచ్చి ప్రజా పార్టీలో చేరినవారు, తరువాత తమ రాజీనామాలను ఉపసంహరించు కొన్నప్పటికీనూడా, కాంగ్రెసు వ్యతిరేక విధానాన్నే యింకా అవలంబిస్తున్నారని వారిపై తగుచర్య తీసుకోవాలని జిల్లాకాంగ్రెస్ సంఘమును కోరడమైనది.

ఆస్పత్రులలో మంచముల పెంపకం

మదరాసు, జూన్ 5 22. 1950 నుండి నేటి వరకు ఆస్పత్రులలో మంచములసంఖ్య పెంచబడినదని, చెప్పుచూ మంచముల సంఖ్యను హిందూపురంలో 15 నుండి 20 కి, పిరసారావుపేట ఆస్పత్రిలో 10 నుండి 20 కి, మదనపల్లి ఆస్పత్రిలో 28 నుండి 40 కి, నెల్లూరు ఆస్పత్రిలో 88 నుండి 120 కి, మచిలీపట్నం ఆస్పత్రిలో 172 నుండి 192 కి పెంచినారని డాక్టర్ రాజన్ నేడు విలేఖరుల సమావేశంలో వెల్లడించారు

మదరాసు జనరల్ ఆస్పత్రిలో మంచముల సంఖ్యను 887 నుండి 1125 పెంచవలిచినట్లు కూడా మంత్రిగారు సూచించారు కుటుంబ ఆస్పత్రిని శాంబరంకు మార్చినందున రాయపేట ఆస్పత్రిలో మంచముల సంఖ్య 150 నుండి 230 కి పెంచారని కూడా తెలిపారు.

జిల్లా ఆస్పత్రులలో

ఎక్స్‌రే ఏర్పాటు

మదరాసు, జూన్, 22 రాష్ట్ర శ్రేమనిధి వారు జారవచేసిన 11 ఎక్స్‌రే యూనిట్లలో ఏలూరు, కడప, మచిలీపట్నం, మెంగుసూరు టూటీకోరిన్ తిరగల్పట్టు ప్రభుత్వ ఆస్పత్రులలో ఎక్స్‌రేవిభాగము ప్రారంభించేదరని, మిగిలిన 6 యూనిట్లనూ కాలికట్ కోకినాడ, కాంబరం, రాయపేట ఆస్పత్రులలోనికి ప్రస్తుతపు ఎక్స్‌రే శాఖలకు ఇచ్చారనీ డా॥ రాజన్ తెలిపారు

ప్రాథమిక విద్యాభివృద్ధి

స్కూళ్లలో పరీక్షలమీద

శిక్షణ ఏర్పాట్లు

మదరాసు, జూన్ 22: కొత్తగ స్కూళ్లను ప్రారంభించుటకు జిల్లాబోర్డులకు పరీక్షలు ఇచ్చుటకు పిలుపు లేక జిల్లాలలో వున్న పలిమెంటరీ స్కూళ్లలో పరీక్షలమీద శిక్షణ ఇచ్చే విధానమును ప్రభుత్వమువారు మరిచారు చేశారు; పరిమెంటరీ విద్యాభివృద్ధికోసం ఈ పరిశ్రమ బడ్జెటులో రు. 5 లక్షలు కేటాయించి యున్నారు; పరీక్షల మీద పనిచేయు స్కూళ్లలోని ఉపాధ్యాయులకు మామూలు శెలవరోజు అవసరమైనచో అదనముగా రు. 10 జీతమిచ్చేదరు

జపాను స్టీమరు సర్వీసు

మదరాసు, జూన్ 22: యునైటెడ్ కింగ్డమ్ మదరాసుకు స్టీమరు సర్వీసు యుద్ధకాలంలో నిలచిపోయింది. తిరిగి యుద్ధపు సర్వీసు కొనసాగించేదీ. యునైటెడ్ కింగ్డమ్ మొదటి స్టీమరు 'ఫిరోజాబాద్' అన్నది 30 తే. మదరాసు రేవుకచ్చినది. జోనిలెప్టను యునైటెడ్ కింగ్డమ్ రియాయితీరనుమా గారిబద్దనుండి మదరాసు మేయరుకి స్వయంగా సందేశం పంపియచ్చేరి మదరాసు ఆగ్నేయాశియా దేశాలలో పెద్ద పట్నమనియు, యీ పట్నానికి జపానుకి వర్తక వాణిజ్యములు తిరిగి యీ స్టీమరు సర్వీసుద్వారా పెంపొందగలవనీ ఆశిస్తున్నామనియు, ఆ సందేశంలో గలదు

మదరాసు మేయరు లేండ్సువ్‌డిస్టీ మేయరు కన్నప్ప మదిలియార్, శెట్టనుకి స్వాగతమిచ్చి, యునైటెడ్ కింగ్డమ్ అభిప్రాయాలతో ఏకీభవించుదు, జపాను తిరిగి తన పూర్వపు దౌన్నత్యమును పొందగలదని ఆశిస్తున్నామనీ బదులు పంపినట్లు పంపిరి.

ఏగ్మూరులో చోరీ

చెన్నపట్నం, జూన్ 23: ఎగ్మూరు గెంగురెడ్డి వీధిలో కొకయింటినుండి నిన్న రాత్రి ఎవరో దొంగలు ఒక ట్రంకుపెట్టెను దొంగలించి అందులోని రూ 4000 విలువ పెండి ప

వివాహము

పులికొండ రామకోటేశ్వరగుప్తగారి సోదరి చి॥ ల॥ సౌ॥ కళకుంతలా దేవికిని, ఏలూరు కా॥ శ్రీ మూజేటి రామ మహాశాయుగారి పోదరుడు రామచంద్రరావుగారి ప్రథమ పుత్రుడు చి॥ శేషగిరి రావుకును తిరుమలలో 16-6-51 న వివాహము జరిగినది శ్రీయుతులు చుండూరు వెంకటరెడ్డి, తెల్లకుల జాలయ్యగార్లు హాజరై యుండిరి

ప్రకటన

శ్రీ కాకుళం కా॥ శ్రీహనుమంతు సూర్యనారాయణ L No 7 గారిపద్దతి అయ్యవారిపేట కా॥ శ్రీ కామయ్యభక్త 24-7-48 తేదీన 16 బంగారు పావుకాసులు గుండీలతో సహా తు 4½ లు ఎత్తుగలవి తాళ్ళటు పెట్టగా యిచ్చిన తాళ్ళటు చీటిపోయినందున పుస్తకదారైన శ్రీ కామయ్యభక్త పదకు బంగారము తవదినియం యితరులకు యివ్వకూడదని తెలిపేయుచున్నాడు.

క్లిక్కరిసిన 17-వ వారము
జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజలు కోరినందున
రోజూ 8 ఆటలు మ 2, సా 6, రా 10 గం

దీనితో దంతములు మెరియును మిక్కిలి తెల్లముగా యుండును
BP/B

అమృతవని

మలబద్ధ నివారణకు మనమైనది మూలవ్యాధి (రక్తము వరునది) తొలగించును "అమృతవని" సేవించిన తిన్న పదార్థములు బాగుగా జీర్ణముచేసి ప్రతి పురుషుడూ కాలవిరేచనముచేయును. స్త్రైయాధికత్య, అజీర్ణము, కడుపునొప్పి శూల మొదలగు జీర్ణాశయ బాధలను వెంటనే తొలగించి శరీరమునకు మామూలు ఆరోగ్యమును గల్గించి శక్తి ఉత్సాహము కల్గించును వెల రు 3/-
అమృతవని డిపో, మద్రాసు 17
స్టాకిస్టులు అప్పా అండ్ కో, మద్రాసు

AT LESS THAN HALF PRICE
ONLY FOR 3 WEEKS
GTS. 10 YEARS



SOLAR WATCH CO.
POST BOX NO 6780 CALCUTTA 7

పై చెప్పబడి వ్యాధి యున్న ఎంపత్సరములు నుంచియున్నూ యెంత సోడా పుష్పు సేవించి యున్నూ ఏ వయస్సులోయున్నూ గ్యారంటీగా బాగుచేయబడును

పి. సుబ్రహ్మణ్యం,
పరిణామశూలలకు స్పెషలిస్టు.
177 గోవిందప్పనాయకన్ వీధి మద్రాసు 1

విజయ సింధూరము
రజిస్టరు
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు-ఏలూరు

తూర్పు పంజాబులో గవర్నర్ పరిపాలన

పార్లమెంటరీ బోర్డుపై రంగాగారి విమర్శ

విడుబోలు, జూన్ 22 తూర్పుపంజాబు పరిపాలనను భారతరిపబ్లిక్ అధ్యక్షుడు కైవశం చేసుకొని, గవర్నర్ ద్వారా నడపవలసివచ్చుటకు పార్లమెంటరీ బోర్డే కారణం అని రంగాగారు ఆరోపించారు

పంజాబు వ్యవహారాన్నంతా పరిశీలిస్తే రాష్ట్రశాసన సభ కాంగ్రెస్ పార్టీకి సరాసరులలో చక్కని మార్గాన్ని నిర్దేశించలేక, ప్రస్తుత దుస్థితి తెచ్చి పెట్టింది పార్లమెంటరీ బోర్డేనని స్పష్టం కాగలదు

"రాష్ట్రశాసనసభలు, రాష్ట్రకాంగ్రెస్ సంఘాలకు బాధ్యతవహించి ప్రవర్తించడం యెంత అవసరమో, పంజాబు వ్యవహారం వల్ల కాంగ్రెస్ అధికారులకు కనుతెప్పకావాలి అలా కనువిప్పుకాకపోయిన యెడల, మిగతా రాష్ట్రాలకు కూడా పంజాబు దుస్థితి వాటిల్లుటకు ఆస్కారంలేదు" అని రంగాగారన్నారు.

రంగాగారి పర్యటన

విజయవాడ, జూన్ 22 ఆంధ్ర ప్రజాపార్టీ ఉపసభాపతులు రంగాగారు ఈ నెలాఖరునుంచీ జూలై నెలాఖరవరకు సర్కారు, రాయలసీమ జిల్లాలలో మరియు గుజరాత్ రాష్ట్రంలోనూ పర్యటిస్తారు వారి పర్యటన కార్యక్రమం -జూన్ 29 నూజివీడు తాలూకా 30 నందిగామ తాలూకా పులిచింతల ప్రాజెక్టుసభ, జూలై 9నుంచి 14 వరకు తూర్పు గోదావరిజిల్లా 15 విజయవాడ ప్రకాశం గారి కంచుమిగ్రహ ఆవిష్కరణోత్సవం 16 పి సి ఘోష్‌తో కలసి గుంటూరుజిల్లా పర్యటన 17, 18 నిడుబ్రోలు మరకొం 19 హైదరాబాదునుంచి బొంబాయికి ప్రయాణం. 21 రాజకోటలో సౌరాష్ట్ర కిసాన్ సభ 22 గుజరాత్ కంట్రోళ్ల రద్దు సభ 23 గుజరాత్ పర్యటన 24, 25 గుజరాత్ నుండి బొంబాయి మీదుగా అనంతపురం కాళ 26 నుండి 31 వరకు అనంతపురంజిల్లా పర్యటన.

నౌకా పరిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ సహాయం

స్టేట్ మంత్రి సంతానంగారి అభయం

బొంబాయి, జూన్ 21 : "భారత ప్రభుత్వం నౌకావ్యాపార కంపెనీలకు నౌకలు సంపాదించిపెట్టడానికి యింకా యితరవిధాల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తుంది కాని నౌకలు కొనుక్కోటానికి అయ్యేడబ్బు కూడా అంతా ప్రభుత్వమే ఇవ్వాలంటే సాధ్యంకాదు. భారతప్రభుత్వం డబ్బుకోసం ఎంత ఇబ్బంది పడుతున్నదీ మీకు తెలియని విషయంకాదు. ఇలాంటి పరిస్థితిలో భారత ప్రభుత్వంమీద అదనపు భారం మోపటం తగదు" అని భారత ప్రభుత్వ రవాణాశాఖ స్టేట్ మంత్రి కె. సంతానంగారు ఈ వేళ యిక్కడ భారతీయ స్టీమ్ షిప్ ఖామందులతో ఆపోసియేషన్ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు

కోస్తా వ్యాపారం విదేశవ్యాపారం నిర్వహించడానికి భారతదేశానికి సరిసి 825000 టన్నుల నౌకలు కావాలనీ, వాటిని విదేశాలనుంచి సంపాదించి పెట్టడానికి భారత ప్రభుత్వం కృషిచేయ గలదనీ, ఆయన హామీ ఇచారు

కొండా రేవును అభివృద్ధిచేయడానికి 10 కోట్ల రూ॥ లు ఖర్చయిం॥ బడిందనీ మరో 8½ కోట్ల రూపాయలతో రేవు దాక లైను మార్గం కూడా ఒకటి చేయబడుతుందనీ ఆయన చెప్పారు. నౌకలను నడిపించటానికి పొందతిక నిపుణులను సిబ్బందిని తగినంతమందిని తయారు చెయ్యాలనీ నావికుల తర్ఫీదునిమిత్తం నెలకొల్పిన ఆయా శిక్షణాలయాలమీద భారతప్రభుత్వం ఏటా 25 లక్షలు ఖర్చు పెడుతోందనీ చెప్పారు స్టీమ్‌షిప్ ఖామందుల అసోసియేషన్ అధ్యక్షుడు జి టి. కొండార్ గారు పంతానంగారికి స్వాగతమిస్తూ, 18 ఫిబ్రవరి కమిషన్‌కు సమర్పించిన నివేదికలో తాము గావించిన విధంగా భారతప్రభుత్వం నౌకావ్యాపార కంపెనీల హక్కుల ప్రణాళిక ఒకటి తయారు చేయాలనీ, బలిష్టమైన వ్యాపార నౌకాదళాన్ని నిర్మించివట్లయితే, మామూలు వ్యాపార రీత్యాయే గాక యుద్ధావసరాలకు కూడ అది ఉపయోగపడగలదనీ, సూచించారు భారత ప్రభుత్వం నౌకా వ్యాపార కంపెనీలకు విరివిగా ధనసహాయం చెయ్యాలనీ మొదటి అయిదేళ్ల పాటు కొత్త వ్యాపార కంపెనీలమీద ఆదాయపు పన్నులు విధించకూడదని ఆయన కోరారు

తీరవ్యాపారం నిమిత్తంగాని, విదేశ వ్యాపారనిమిత్తంగాని, నౌకా పరిశ్రమవారు కొనే ఓడలభారీలలో 75% డబ్బును భారత ప్రభుత్వంవారు అప్పుగాయివ్వడం యోగ్యమన్న ఒకసూచనను శ్రీ కొండార్ నేడు జాతీయ పొగఓడల యజమానులసంఘం వార్షిక సమావేశంలో ఇచ్చిన అధ్యక్షోపన్యాసంలో చేశారు

ఈ అప్పును ప్రభుత్వం 2% వడ్డీకిఇవ్వాలని, 15 సంవత్సరాలలో తీర్మానంచేసి ఏర్పాటువుండాలని శ్రీ కొండార్ అన్నారు

భారతదేశ తీరవ్యాపారంగాని, విదేశ వ్యాపారంగాని బాగా జరగాలంటే ప్రస్తుతం 825 వేల టన్నుల నౌకలుకావాలని ఇందుకుగాను 85 కోట్ల రూపాయలు అవసరమని ఆయన వెల్లడిచేశారు

ప్రభుత్వం యీ విషయంలో తనఅభిప్రాయం యేమిటో త్వరగాప్రకటించాలని ఆయన యీ సందర్భంలో ఒకవిజ్ఞప్తిచేశారు

దప్తారీకి సొలిసిటర్ జనరల్ ఉద్యోగం

న్యూఢిల్లీ, జూన్ 22 గాంధి హత్య కేసులో ప్రాసిక్యూషన్ న్యాయవాదిగా పని చేసిన శ్రీ పి కే దప్తారీగారిని భారత ప్రభుత్వ సొలిసిటర్ జనరలుగా నియమించారని తెలుస్తున్నది దప్తారీగారు జూలై 1 తేదీన యిక్కడ అధికారం స్వీకరిస్తారు.

భారతదేశంలో అమెరికను ధాన్య సరఫరా విధానం

ఇండియాకు విచ్చేసిన అమెరికను ప్రతినిధి చర్చించవచ్చు

ఢిల్లీ, జూన్ 22 : అమెరికా ప్రభుత్వ విదేశాంగ కార్యదర్శికి సంప్రతింపు దాదాపు విలియంపాలీగారు సైగాలో పర్యటించి ఇండియాకు విచ్చేసిరి వీరు నేడు ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు ఇలా అన్నారు ఇచట ఇండియా ప్రభుత్వాధికారులతో నేను కొన్ని వ్యవహార విషయములను చర్చించెదను అమెరికానుండి ఇండియాకు సప్లయి చేయబడు ధాన్యము సదేశంలో సవ్యంగా అన్ని ప్రాంతాలకు సప్లయి చేయబడునట్లుగా కనిపెట్టి చూడడానికి ఒక వ్యవహార విధానమును సిబ్బందిని ఏర్పాటుచేయు విషయమై ఇండియా ప్రభుత్వాధికారులతో సందర్భానుకూలం కలిగితే నేను చర్చిస్తాను కాని, ఇదంతా నాకు సంబంధించిన వ్యవహారంకాదు అమెరికాప్రభుత్వం తాబూకు ఆర్థిక సహకార పరిపాలనా శాఖాధికారికి సంబంధించినదై యున్నది. అయినప్పటికీ ఢిల్లీలో ఇండియా ప్రభుత్వాధికార్లతో సందర్భవశాత్తుగా యీ విషయంకూడ నేను చర్చించవచ్చును.

భారతదేశంలోని ఆహారపరిస్థితిని పరిశీలించుటకై పాలీగారు గత సోమవారం ఢిల్లీకి వచ్చిరి ఇండియాలో ఒక మాసంపాటు పర్యటిస్తారు

సైగాలో మీరు పర్యటించినపిమ్మట భారతదేశంలో మీ శ్రద్ధాసక్తిని ఆకర్షించుచున్న విషయమేమిటి? యని పత్రికా ప్రతినిధివారిని ప్రశ్నింపగా ఇలా అన్నారు

ఇతరదేశాలు మాకంటె తక్కువ సుభిక్షంగా ఉంటున్న స్థితిలో అమెరికాలో మేము భాగ్య భోగ్యాలతో తులతూగుతూ ఉండగలము నే మన్నకము మాకు లేదు ప్రపంచంలో శాంతిని కాపాడుటకు భారతదేశంతో అమెరికాకు స్నేహభావం అవసరం అటువంటి స్నేహభావమునే కలుగచేసి వృద్ధిచేయవలెననియే మా సంకల్పం.

అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమాను తన సంకల్ప కార్యక్రమంలో పాల్గవ అంశముగా శాస్త్ర నిపుణుల అమెరికా ప్రభుత్వము ఇండియావంటి వెనుకబడిన దేశాలకు సహాయము చెయవలెనని ప్రకటించెను అందు కొరకై 10 లక్షల డాలరులను ప్రత్యేకించెను కాని భారతదేశములో అమెరికాను గూర్చి ప్రచారం చేయుటకై అనేక లక్షల డాలరులను అమెరికా ప్రభుత్వం ఖర్చు చేస్తుంది ఎందుచేత నవిపత్రికా విలేఖరి ప్రశ్నింపగా పాలీగారు యిలా అన్నారు అమెరికా వహించినన్ని బాధ్యతలను ప్రపంచంలో మరదేశమున్నూ వహించలేదు. ట్రూమను ప్రణాళికలోని పాల్గవ అంశము వనుపరించి సహాయము ఎక్కువగా రాలేదనే యెడలఅది సంకల్ప లోపంవల్ల కాదు ఆయా శాస్త్ర సంకేత విద్యలయందు సుశిక్షితులైన నిపుణులు సమృద్ధిగా లేకపోవడమే కారణం

2 వేల డిటెన్యూల నిర్బంధం అనవసరం

వివిధ రాష్ట్రాలలోని సలహా మండలుల నిర్ణయం

ఢిల్లీ, జూన్ 22 ప్రివెంటివ్ డిటెన్షను ఆక్టు (నేర నిరోధ నిర్బంధ చట్టము) వనుపరించి ఎవరికైనను నేరముచేయు సంకల్పమున్నదనే అనుమానం కలిగినయెడల అట్టివారిని న్యాయ విచారణ లేకుండా నిర్బంధములో ఉంచవచ్చును. కాని, యీ ఆక్టు ఇటీవల సవరణ చేయ బడింది

ఆ విధంగా నేర విచారణ లేకుండా నిర్బంధంలో ఉంచబడిన డిటెన్యూల సంగతి సందర్భమును గూర్చి పరిశీలించి వారిని జైలులో ఉంచడం అక్రమమనిగాని, అవసరమనిగాని గవర్నమెంటుకు సలహాయిచ్చే నిమిత్తమై సలహామండలి ఒకటిగానీ అనేకంగాని ప్రతి రాష్ట్రంలోను నియమించవలెనని సవరణ చట్టములో కాంపబడెను ఈ సవరణ చట్టంలోని నిబంధన వనుపరించి 18 రాష్ట్రములో సలహా మండలులు నియమింపబడెను 2,237 మంది డిటెన్యూల విషయమై విచారణ చేసి వారిలో 1,008 మంది యొక్క నిర్బంధశిక్ష అవసరమని సలహా మండలులచే నిర్ణయింపబడెను ఈ సలహా మండలి యొక్క నిర్ణయమును గవర్నమెంటు చిరసాధహించి తీరాలి అని గత ఫిబ్రవరి మాసంలో చేయబడిన సవరణ చట్టంలో కలదు ఈ సలహా మండలులయందు న్యాయమూర్తులుగా పనిచేసినవారు నియమింపబడవలెను మద్రాసు రాష్ట్రంలో అటువంటివి 2 సలహా బోర్డులు నియమింపబడెను.

ఇంకా కొన్ని రాష్ట్రాలలోని సలహా మండలుల తీర్పు నిర్ణయములు ఇంకా ఇండియా ప్రభుత్వపు హోంశాఖ వారికి చేరవలసి యున్నవి

పెట్రోలు సప్లయికి భారత ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, జూన్ 22. పర్షియా నూనె గనులు కొంతకాలం నిలిచిపోయే పక్షంలో తనకు ప్రెటోలు సప్లయి సక్రమంగా జరిగేట్లు చేయటానికి భారత ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేస్తున్నది నిర్మాణశాఖ మంత్రి పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తూ, నూనె కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నారు

పర్షియా నూనె గనులు కొద్దిరోజులు మాత్రమే నిలిచి పోతే ఇండియాకు ఏమి ఇబ్బంది కలగదనీ, ఎక్కువ రోజులు ఆగిపోతేమటుకు, ఇతరత్రా సప్లయికోసం విచారించ వలసినదేనని తెలుస్తున్నది.

(యు. పి. ఐ)

కాంగ్రెస్ ఎన్నికల సభలో కొట్లాట

ముష్టియుద్ధాలు, పొదరక్షల ప్రయోగాలు

అంబాలా, జూన్ 22 నేటి మధ్యాహ్నము కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధుల ఎన్నికలు జరుగుతుండగా కాంగ్రెస్ వాదులలో రెండు ముఠాలు కలహించి ముష్టియుద్ధాలు చేశారు ఒండొరులపై చెప్పులు స్వేచ్ఛగా ప్రయోగించారు. కాంగ్రెస్ కమిటి కార్యకర్తలు ఎన్నికలు జరిగిన తరువాత మూడు ప్రతినిధుల స్థానాలకు రెండు ముఠాలవారూ 11 నామినేషన్లు దాఖలు చేశారు 5 నామినేషన్లు చెల్లవని రిటర్నింగ్ ఆఫీసరు నిర్ణయించాడు. ఒక అభ్యర్థి మతాభిమానం కలవాడనే కారణాన అతని అభ్యర్థిత్వానికి ఒక పక్షమువారు ఆక్షేపిస్తుండగా ఆ అభ్యర్థి ఆక్షేపించిన అతనిపై పొదరక్షల ప్రయోగించాడని చెప్పుకున్నారు. అంతట పది నిమిషాలపాటు ముష్టియుద్ధాలు పొదరక్షల ప్రహరణాలు స్వేచ్ఛగా జరిగినవి. ఒకడికి నోట్లోనుండి రక్తంకారుతూ వుండెను ఒకణ్ణి గడ్డంపికి లాగ్గొని పోతూ వుండిరి చాలా మందికి చొక్కాలు లాగులు చిరిగిపోయినవి. అల్లరి చేశారనే కారణం చేత అభ్యర్థులుగా నిలబడానికి యిద్దరు అనర్హులని రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించి, వారిని కాంగ్రెస్ ఆఫీసు నుండి వెడల గొట్టాడు

బెంగుళూరులో ఏ ఐ. సి సి. సమావేశం కృపలానీ ప్రకటన

లక్నో, జూన్ 22 కాంగ్రెసులో వచ్చిన తిగాదాలను పరిష్కరించడానికి ఏ ఐ సి సి ప్రత్యేక సమావేశం జరపాలనే ప్రతిపాదనతో తనకు ఏమీ సంబంధంలేదని ఆచార్య కృపలానీగారు ఈవేళ యిక్కడ స్పష్టంచేశారు "భారత ప్రభుత్వమూ కాంగ్రెసూ తృప్తిపరచవలసింది పన్నుకాదు, దేశాన్ని" అని ఆయన అన్నాడు.

దేశాన్ని సంతృప్తిపరచకపోతే, హింసా విద్వేషాలు ప్రజల్లో రగుల్కొనవ తప్పదు. కశ్మీర్‌కు వచ్చికూడా కాంగ్రెసునుంచి యింకా రాజీనామా ఇవ్వనివారిని గురించి మాట్లాడుతూ, పరిస్థితులు యింకా స్పష్టపడని ఈ సంధిగ్ధ సమయంలో ఇటువంటి వారిని తొందరపడి విమర్శించటం తగదన్నారు.

సబ్బు పారిశ్రామికుల సమస్యలు

కలకత్తా సమావేశ వివరాలు

కలకత్తాలో జరిగిన ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్స్ అసోసియేషన్ వారి 17 వ వార్షిక సమావేశాన ప్రసంగిస్తూ శ్రీ యస్ పి గోద్రెజ్ భారతదేశంలో సబ్బుపరిశ్రమ ఇంతవరకు పొందిన అభివృద్ధిని సమీక్షించారు భారతదేశపు సబ్బు పరిశ్రమ నేడు తీవ్రపరిస్థితుల నెదురుకొంటున్నదని శ్రీ గోద్రెజ్ వివరించారు ఉత్పత్తి వ్యయం విపరీతంగా పెరిగిపోవటం చేతను, యుద్ధానంతరం ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవటంచేతను ఈ పరిశ్రమకు గత మూడు సంవత్సరాలుగ బహు కష్టపరిస్థితు లేర్పడినవనీ, అసోసియేషన్ వారి సహకారమైన అభ్యర్థనలకు జవాబుయిచ్చి ప్రభుత్వం అవసరమైన సహాయం చెయ్యకపోతే ఈ పరిశ్రమ బ్రతికి బైటపడటం కష్టమనీ వీరు ఉద్ఘాటించారు. ఈ పరిశ్రమకు మూలాధారమైన కొబ్బరినూనె, కాస్టిక్ సోడాలధరలు విపరీతంగా పెరిగిపోయినవనీ, దిగుమతి అవుతున్న కొబ్బరి నూనెధర పరిశీలిస్తే అందులో దాదాపు 100కి 40 పాళ్లు ఎగుమతి, దిగుమతి సుంకాలవల్ల ఏర్పడినదనీ ఈ పరిశ్రమ యోగక్షేమరీత్యా ప్రభుత్వం ఈ సుంకాలను వెంటనే తగ్గించటం అత్యవసరమనీ తెల్పారు సుంకాలు తగ్గించుటవల్లనే నూనెటికి తగ్గిపోతున్న ఉత్పత్తి ప్రమాణాన్ని పుంజుకుని ఈపరిశ్రమ ఎగుమతులుకూడా అభివృద్ధిచెయ్యగలదని వీరు చెప్పారు సబ్బులరవాణామీదరైల్వే శ్రేణియిటు భారంగాఉన్నదనీ, దీనిని విశేషంగా ఉత్పత్తి జాల్లో భరించవలసి వస్తున్నదనీ, కనీసం పెద్ద పట్టణాలకు చేసే రవాణాల మీదనైనా ఈ రేటును తగ్గించితే పరిశ్రమకు కొంత సదుపాయం కలుగుతుందనీ చెప్పారు. ఇటీవల జరిగిన ఇండో పాకిస్తాన్ వ్యాపార ఒడంబడికలో భారత దేశాన్నుంచి పాకిస్తాన్‌కు సబ్బుల ఎగుమతికి ఏర్పాటు చెయ్యబడకపోవటం విచారకరమనీ, సబ్బుల ఎగుమతి కూడ ఈ ఒడంబడికలో చేరేట్లుచేసి ఈ పరిశ్రమకు తోడ్పడ వలసిందనీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

తీర్మానాలు

వార్షిక సమావేశంలో ఈ పరిశ్రమ నేడు చిక్కుకొనియున్న విషమపరిస్థితిని అధిగమించ కలగటానికిగాను ఈ పరిశ్రమకు కొబ్బరినూనె, ఇతరనూనెలు కావలసినంత మొత్తము సప్లయి అగునట్లు చూడవలసినదనీ, విదేశీ టాయిలెట్రీ పదార్థుల దిగుమతులను నిషేధించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

సబ్బు పరిశ్రమయొక్క పాలుపరి ఉత్పత్తి 1948 లో 1,90,000 టన్నులున్నది. 1950 లో 70,000 టన్నులకు పడిపోయిందనీ సబ్బుపరిశ్రమ అడ్వయిజరీ పానెల్ వారు నిర్ణయించిన పాలుపరి ఉత్పత్తి లక్ష్యమైన 800,000టన్నుల ప్రమాణాన్ని తిరిగింతి వ్యవధిలో అందుకొనవలసి గలుగునట్లు ఇప్పుడు పని చేస్తున్న పరిశ్రమ యానిట్లను ప్రభుత్వం బలపరచ వలెననీ ఈ సమావేశంలో తీర్మానింపబడింది

సిమ్లా హాకీ టూర్నమెంటు

సిమ్లా, జూన్ 28 పంజాబ్ పోలీసు జట్టు నేటి సాయంకాలం జరిగిన హాకీ ఆటలో 2-0 స్కోరుతో గర్కియాన్సు స్పోర్ట్స్ క్లబ్ జట్టును ఓడించి, పంజాబ్ హాట్ పదేరీ హాకీ టూర్నమెంటు సెమి ఫైనల్ లో ప్రవేశించారు.

రేడియో

జూన్ 25 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 నుండి 8 15 వరకు ఆంగ్లమున వా॥ మ॥ మద్రాసు (బి) వరె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥ 4 నుండి 4-30 వరకు చిత్రవాణి (బి)

సా॥ 5 30 శ్రుతి వెంకటరమణమ్మ 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎమ్. వేణు (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము మద్రాసు (బి) వరె 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము మద్రాసు (బి) వరె 7-30 సంగీత శకలు 7-45 లయభాను కే చల్లపల్లి కృష్ణమూర్తిశాస్త్రి వయోలిన్ 8 20 శ్రుతి వెంకటరమణమ్మ 8-40 చల్లపల్లి కృష్ణమూర్తి వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 నుండి 9-30 వరకు ఎమ్ ఆంబుజవల్లి వీణ

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-15 తమిళమున వా॥ 7 30 టి వి వెంబుయ్యర్ 8 నుండి 8 15 వరకు ఆంగ్లమున వా॥ మ॥ 12 30 మేనత నుండి 1 మహాగ మండలి గందరము పూపెదరోయి త్రిపాల ప్రసంగ సాహిత్యము పారిజాతహరణము ప్రసంగము కే సుబ్రమణ్య శిబ్రదాన్యము వార్తాసమీక్ష కె కాంత 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఫిల్మ్ సంగీతము (బి) 2 తమిళమున వా॥ 2 10 హిందీ పాఠము (తమిళమున) 2-30 నుండి 2 45 వరకు గానమంజరి (బి) 4 మద్రాసు (బి) వరె 4 30 నుండి 5 వరకు పాశ్చాత్య సంగీతము (బి)

సా॥ 5 30 చిత్తూర్ వి సుబ్రమణ్యం వయోలిన్ 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము (ఆంగ్లమున) 6-20 మాయవరం కె వి వేణు గోపాలయ్యర్ 7 గీతమంజరి (బి) 7-15 తమిళమున వా॥ 7-30 తమిళమున ప్రసంగము 7-45 జి ఎన్ బాలసుబ్రమణ్యం ఆర్ ఎస్ గోపాలకృష్ణన్ వయోలిన్ ఎస్ వి ఎస్ నారాయణన్ మృదంగం టి ఎస్ విశ్వాద్రి అయ్యర్ మటం 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో పాఠము 9 30 మద్రాసు (బి) వరె 10 నుండి 10-30 వరకు వాద్యసంగీతము (బి)

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము 7 30 నుండి 8-15 వరకు మద్రాసు (ఎ) వరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12-30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (బి) 1 30 మద్రాసు (ఎ) వరె 1-40 ఫిల్మ్ సంగీతము (బి) 1-50 తెలుగున వా॥ 2 పొరంగి నిలయ విద్వాంసుడు 2 10 హిందీ పాఠము 2-30 నుండి 2-45 వరకు మద్రాసు (ఎ) వరె 4 నాగపూడి శంకరన్ 4 30 నుండి 5 వరకు మద్రాసు (ఎ) వరె

సా॥ 5 30 మద్రాసు (ఎ) వరె 6-20 సాయం సంగీతము (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి రచన ముప్పలిశ్రీనారాయణ ఈశ్వరోక్తి రాజగీతం విశేషాలేమిటి? ప్రకటనలు ఫరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము అన్నమయ్య కీర్తనలు గోష్ఠిగానం 7 30 సంస్కృత సాహిత్యము జగన్నాథ పండితరాయల ప్రసంగము జమ్మలమడక మాధవ రామశర్మ 7-45 మద్రాసు (ఎ) వరె 9-15 తమిళమున రూపకము 9-30 టి ఎస్ నారసింహన్ 10 నుండి 10-30 వరకు మద్రాసు (ఎ) వరె

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున 7-15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-20 టి ఎన్. సుమనాంబ 7 50 జి పాపయ్య 8 ఆంగ్లమునవా॥ 8 15 విషార్ అలీ సాదీ 8 30 పై ఎల్ సాస్త్రి 8-45 విషార్ అలీ, సాదీ 9 నుండి 9 15 వరకు ఉర్దూలో వా॥

మ॥ 12 30 గీత, మజలిస్ (బి) 12-50 మహారాష్ట్రమున వా॥ 2 సితార్ (బి) 1-10 గేయమాల (బి) 1 30 ఆంగ్లమున వా॥ 1-40 వయోలిన్ (బి) 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥

సా॥ 5 30 మహారాష్ట్రమున కార్యక్రమము 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు 6 20 వైద్యుని ప్రసంగము 6-30 పై ఎల్ సాస్త్రి 6 45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8 15 ప్రసంగము 8-30 మల్లాది అన్నపూర్ణ 8 50 కమల్ అర్కాస్త్రి 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9 30 నుండి 10-15 వరకు చిత్రలేఖ నాటిక హిందీ మాతృక కగపతి చరణ్ వర్మ

క్రీడారంగం

రెండవ క్రికెట్ 'టెస్టు' ఆట

లండన్, జూన్ 23: ఇంగ్లండు, దక్షిణాఫ్రికాలకు ఇక్కడి లార్డ్స్ గ్రౌండులో మూడురోజులు జరుగుతున్న రెండవక్రికెట్ 'టెస్టు' ఆట నేడు సమాప్తమైనది ఇంగ్లండు జట్టు 10 వికెట్లతో గెలిచారు

దక్షిణాఫ్రికాజట్టు రెండవ ఇన్నింగ్సులో 211 పరుగులకు అవుటుఅయ్యారు. ఇంగ్లండు జట్టు రెండవఇన్నింగ్సు ప్రారంభించి, వికెట్లు నష్టం లేకుండా 16 పరుగులు చేసి గెలుపొందారు.

ఇంగ్లండువిజయానికి టాటర్‌సాల్ బౌలింగు చాలవరకు కారణమైనది. దక్షిణాఫ్రికా మొదటిఇన్నింగ్సులో టాటర్ సాల్ 7 వికెట్లు, రెండవఇన్నింగ్సులో 5 వికెట్లు తీసుకున్నాడు.

ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జూన్ 24 గత సాయంకాలం ఎస్. ఐ ఎ గ్రౌండులో జరిగిన ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫ్రాన్సర్ ఫైనల్ ఆటలో బి అండ్ సి మిల్స్ జట్టు 2-1 స్కోరుతో ఎం ఎస్ ఎం రైల్వే ఎథిలిటిక్ అసోసియేషన్ జట్టును ఓడించారు

విల్లింగ్డన్ కప్ హాకీ

మద్రాసు, జూన్ 24 స్టేడియమ్‌లో గత సాయంకాలం జరిగిన విల్లింగ్డన్ కప్ హాకీ టూర్నమెంటు ఆటలో కోలాబర్ గ్రీన్సు జట్టు 5-0 స్కోరుతో సెల్లూరు బాక్ హాకీ క్లబ్ జట్టును ఓడించారు.

ఇండియాకు 2400 టన్నుల న్యూస్ ప్రింట్

వాషింగ్టన్, జూన్ 22 : అంతర్జాతీయ ముడిపదార్థాల మహాసభ కాబోటు న్యూస్ ప్రింట్ ఉపసంఘంవారు ఇండియా, పాకిస్తాన్, మలయా సింగపూర్ ఫిలిప్పయినులు గ్రీసు యుగోస్లావియాలకు న్యూస్ ప్రింట్ కాగితాన్ని సరఫరా చేయవలసిందని అమెరికాకు, కెనడాకు సిఫార్సు చేశారు.

ఈ దేశాలకు ఈసంఘం నిర్ణయించిన కోటాలు ఈ విధంగా వున్నాయి.

ఇండియా	2400 టన్నులు
పాకిస్తాన్	500 టన్
మలయా, సింగప